## 7న కలెక్టరేట్ ఎదుట ఆందోళన: ఏఐటీయుసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : నెల, నెలా ఇవ్వాల్సిన వేతనాలు క్లాప్ మిత్రలకు 7 నెలలు నుంచి 9 నెలలు విడుదలకు నోచుకోలేని పక్షం లోనే నవంబర్ 7న స్వచ్ఛభారత్ కార్మికులు యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర వ్యాప్త ఆందోళన కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టవలసి వచ్చిందని ఎఐటియుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ, స్వచ్ఛ భారత్ కార్మికుల యూనియన్ గౌరవ అధ్యక్షులు కేసి.బాదుల్లా తెలియజేశారు. శుక్రవారం స్థానిక హోచిమీన్ భవన్ యందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ లోని క్లాత్ మిత్ర కార్మికులకు 15వ ఆర్థిక సంఘం నిధులు నుంచి వేతనాలు చెల్లించాలన్న పంచాయతీరాజ్ అధికారుల ఆదేశాలను జిల్లాలో ఏ ఒక్క సర్పంచ్ పాటించకపోగా పనులు చాలించుకోండి అని చెప్పి ఉచిత సలహా ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పుల ప్రకారం సమాన పనికి సమాన వేతనాలు మున్సిపల్ కార్మికుల మాదిరిగా చెల్లించాలని సామాజిక భద్రతా చట్టంలో భాగంగా పిఎఫ్,ఈఎస్ఐ, పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో స్వచ్ఛభారత్ కార్మికుల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఈ. చిన్నవెంకటసుబ్బయ్య, సహాయ కార్యదర్శి ఆంజనేయులు, నాయకులు ప్రతాప్ లు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక శుద్ధ ఏకాదశి పూజలు

విశాలాంధ్ర -కమలాపురం : మండల పరిధిలోని రామాపురం పుణ్యక్షేత్రంలో వెలిసిన అతి పురాతనమైన శ్రీ మోక్ష నారాయణ స్వామిలు ఆషాడ శుద్ధ ఏకాదశి రోజున పాల కడలిలో యోగ నిద్రకు ఉపక్రమించిన శ్రీ మహావిష్ణువు కార్తీక ఏకాదశి రోజునే మేల్కొంటాడని పురాణ కథనం. అని ఆలయ అర్చకులు తెలిపారు. కార్తీక శుద్ధ ఏకాదశిని 'ప్రబోధైకాదశి','బృందావన ఏకాదశి' అనే పేరుతో పిలుస్తారు.పాపాలను హరించే ఈ ఏకాదశితో 1000 అశ్వమేధ యాగాలు, 100 రాజసూయ యాగాల పుణ్యం లభిస్తుంది. కొండంత పత్తిని చిన్న నిప్పు రవ్వ ఎలా కాల్చి బూడిద చేస్తుందో అలాగే ఒక జీవుడు, తన వేలజన్మలలో చేసిన పాపాలను కాల్చివేస్తుంది ఈ ఏకాదశి ఉపవాస వ్రతం. ఈ రోజు చిన్న పుణ్యకార్యం చేసినా, అది సుమేరు పర్వతానికి సమానమైన పుణ్య ఫలితం ఇస్తుందని, ఈ ఏకాదశి వ్రతం చేసినవారికి సాధించలేనివి ఏమి ఉండవని సాక్షాత్తు బ్రహ్మదేవుడు వివరించారు. అంతకుముందే ఆలయంలో కార్తీక శుద్ధ ఏకాదశి పునస్కరించుకొని ఆలయ అర్చకులు సేవకులు స్వామివారికి అభిషేకం మహా మంగళ హారతి ప్రత్యేకపూజ తోపాటు స్వామివార్లను పూలదండలతో అలంకరించారు నగరంలోని పాతాళ సోమేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం పునస్కరించుకొని ఆలయ సేవకుడు శర్మ ఆధ్వర్యంలో స్వామివార్లకు తెల్లవారుజామున పూజ పునస్కర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కాయకపూర్ సమర్పించారు.

## డిసెంబరు 9 వరకు పట్టభద్రుడు ఓటరు నమోదు చేసుకోవచ్చు

విశాలాంధ్ర-అట్లూరు : నవంబర్ 7వ తేదీలోపు పట్టభద్రులు ఓటరు నమోదు చేసుకోవాలని దానిని డిసెంబరు 9వ తేదీ వరకు ఎన్నికల కమీషన్ పొడిగించినట్లు ఉత్తర్వులు అందాయని మండల వైసీపీ యువ నాయకుడు పోతిరెడ్డి రెడ్డయ్య పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాబోవు పశ్చిమ రాయలసీమ వైసీపీ అభ్యర్థిగా వెన్నపూస రవీంద్రారెడ్డికి మద్దతు ఇవ్వాలన్నారు. 2019 అక్టోబర్ మాసానికి డిగ్రీ, ఇంజనీరింగ్ డిగ్రీకి సమానమైన డిప్లొమా, అగ్రికల్చర్ ఎంబీబీఎస్, ఓపెన్ డిగ్రీ పూర్తి చేసిన వారు అర్హులన్నారు. కావున ప్రతి ఒక్క పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని వైసీపీ నాయకులు, కార్యకర్తలు వారి బంధువులు, స్నేహితులు తెలిసిన వారికి పట్టభద్రులై ఉంటే ఓటరుగా నమోదు చేయించాలన్నారు. గత ఎన్నికల్లో నమోదు చేసుకున్నప్పటికీ కొత్తగా మళ్లీ చేసుకోవాలన్నారు. నవంబర్ 7 నుండి డిసెంబర్ 9వ తేదీ చివరి తేదీ అని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి, నరసింహ, పెంచలయ్య, ఉప్పత్తి సుబ్బారెడ్డి, గంగిరెడ్డి పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-వేంపల్లె: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య కోరారు. మండలంలోని తాళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మిట్టపల్లి ఎస్సి కాలనీలో దోమల నివారణ వరకు పైరత్రం పిచికారీ చేసి, ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, నిల్వలున్న నీటిలో నీటి తొట్టెలలో అబేట్ పిచికారీ చేశారు. అనంతరం మలేరియా. డెంగ్యూ వ్యాధుల అవగాహనా కోసం కరపత్రాలు పంపిణీ చేశారు. సిద్ధయ్య మాట్లడుతూ వర్షాలు పడుతున్నాయి కాబట్టి నీరు నిల్వలు లేకుండా చూసుకోవాలని, దోమ కాటుకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. డెంగ్యూ లక్షణా లు ఉన్నట్లు అయితే పులివెందుల ఏరియా హాస్పిటల్ లో రక్తపరీక్షలు చేయించు కొని వ్యాధి నిర్ధారణ అయిన తరువాత మందులు వాడాలని తెలియజేశారు. కార్యక్రమములో సిహెచ్ఓ వెంకట రత్నం, సూపర్ వైజర్ వెంకట లక్ష్మమ్మ, నాగ స్వర్ణమ్మ, ఆశా కార్యకర్త పార్వతి పాల్గొన్నారు.

**పుల్లయ్యతోటలో:** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జరిగే ఫ్రైడే డ్రైడే

కార్యక్రమంలో భాగంగా వేంపల్లె గ్రామ సచివాలయం-6 పరిధిలోని పుల్లయ్యతోట వీధి నందు శుక్రవారం ఉదయం ఆరోగ్య సిబ్బంది ఇంటింటా దోమల లార్వా సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మెల్) యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి ప్రజలతో మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఇంటిలోని మంచినీటి పాత్రలు తొట్లు అంచులు పీచుతో రుద్ది శుభ్రం చేసి తర్వాత ఎండబెట్టిన తర్వాత తిరిగి నీళ్ళు నింపుకోవాలని సూచించారు. కావున దోమలు పుట్టకుండా కుట్టకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో యంయల్‌హెచ్‌పి పద్మజ, ఏఎన్ఎమ్ శిరీష , ఆశా కార్యకర్త పి.తులసి పాల్గొన్నారు.

## ఎఫ్ఏ పరీక్షల తనిఖీ

విశాలాంధ్ర-మైదుకూరు : మైదుకూరులోని ఉర్దూ హైస్కూల్లో జరుగుతున్న ఎను పరీక్షలను డీఈవో దేవరాజు తనిఖీ చేశారు. అనంతరం 8వ తరగతి విద్యార్థులను కొన్ని ప్రశ్నల ఆడిగి, వారు చెప్పిన సమాధానాలతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఉర్దూ పండిట్ సత్తార్ ఫైజీని పద్యం చెప్పాలిందిగా కోరిన డీఈఓ విద్యార్థులను ఆ పద్యానికి అర్థం చెప్పమని అడిగారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం శివ నారాయణమ్మ, ఉపాధ్యాయులతో పదో తరగతి విద్యార్థుల గురించి చర్చించారు. చదువులో వెనుక బడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. హెచ్ఎం గదిలో ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు రిజిస్టర్లను ఆయన తనిఖీ చేశారు. జగనన్న గోరుముద్ద పేరుతో పిల్లలకు వడ్డించేందుకు తయారు చేసిన మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి భోజనం బాగుం దని వంట ఏజెన్సీ వారిని మెచ్చుకున్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించాలి: ఎంఈఓ షర్మిల రాణి

విశాలాంధ్ర - చెన్నూరు : మండలంలోని ఉన్నత పాఠశాలలు ప్రాథమికోన్నత పాఠశాలల ప్రాథమిక పాఠశాలలు నందు వంట ఏజెన్సీ తయారు చేసే భోజనంతోపాటు ఆహార పదార్థాలను పరిశీలించాలని చెన్నూరు మండల విద్యాశాఖ అధికారి స్టెల్లా షర్మిల రాణి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను పరిశీలించారు. చెన్నూరు మండలంలో పాఠశాలలకు రంగు మారిన గుడ్లు చెడిపోయిన గుడ్లు ఏజెన్సీ వారు సరఫరా విషయంపై శుక్రవారం మధ్యాహ్నం చెన్నూరు ఎంఆర్సీ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి ల్లా షర్మిల రాణి మాట్లాడుతూ పాఠశాలలకు బియ్యము కంది బేడలు గుడ్లు కూరగాయలు ఇతర ఆహార పదార్థాలను పునరుద్ధరింపజేయాలని నిర్ణయించారు. వంట ఏజెన్సీ వారు వంట ఎలా చేస్తున్నారు. వంట ఏజెన్సీలో వెంటనే తమ లోటుపాట్లు ఉన్నా దృష్టికి తీసుకురావాలని ఆమె సూచించారు. మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో రంగు మారిన గుడ్లు చెడిపోయిన గుడ్ల స్థానంలో ఏజన్సీలు నాణ్యత కలిగిన గుడ్లను వాహనాల ద్వారా పాఠశాలలకు చేర్చడం ఇప్పటికే 75 శాతం పాఠశాలలకు నాణ్యత గల గుడ్లు అందజేసే విధంగా చర్యలు చేపట్టారు. చెడిపోయిన గుడ్లను ఏజెన్సీ వారే తీసుకువెళ్లారని ఉపాధ్యాయులకు సూచించారు. ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా వంట ఏజెన్సీ ఉపాధ్యాయులు అప్రమ త్తంగా ఉండాలని. సమావేశంలో చెన్నూరు బాలుర ఉన్నత పాఠశాల. బాలికల ఉన్నత పాఠశాల కొండపేట, రామనపల్లి, చిన్న మాసుపల్లి, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యులు మండల విద్యాశాఖ ఎమ్మార్సీలు. ఇలాంటి సంఘట నలు పునరావతం కాకుండా వంట ఏజెన్సీ ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలి. సమావేశంలో చెన్నూరు బాలుర ఉన్నత పాఠశాల. బాలికల ఉన్నత పాఠశాల కొండపేట, రామనపల్లి, చిన్న మాసుపల్లి, ఉన్నత పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ ఎమ్మార్సీలు. ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా వంట ఏజెన్సీ ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలి. సమావేశంలో చెన్నూరు బాలుర ఉన్నత పాఠశాల. బాలికల ఉన్నత పాఠశాల కొండపేట, రామనపల్లి, చిన్న మాసుపల్లి, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ ఎమ్మార్సీలు పాల్గొన్నారు.

## రోడ్లపై గుంతలతో వాహణదారులకు ఇక్కట్లు

### హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో ప్రమాదాలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: బద్వేల్-బ్రహ్మంగారి మఠం వెళ్లే రోడ్డు గుంతలమిట్టలతో నిత్యం వాహనాలు తిరుగుగూ బద్వేల్ బ్రహ్మంగారి మఠం ఏపీఎస్ఆర్టీసి బస్సులు, ప్రైవేటు వాహనాల రాకపోకలు రద్దీగా ఉంది. ఇటీవల రోడ్డు దెబ్బతినడంతో వర్షాలకు గుంతల మురికీనరు ఉండటంతో ద్విచక్ర వాహణదారులకు ప్రమాదకరంగా మారింది. అదేవిధంగా మలుపుల వద్ద హెచ్చరిక బోర్డు లేకపోవడంతో వర్శాలకు రోడ్లపై కంపచెట్లు ఉండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ సమస్యలన్నింటిని ఆర్అండ్‌బీ అధికారులు పట్టించుకోవడం లేదు. వాహణదారులకు ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్థులు తెలుపుతున్నారు. అదేవిధంగా మైదుకూరు వనిపెంట నుండి మిట్టమానుపల్లె, బ్రహ్మంగారి మఠం రోడ్లపైక కంపచెట్లు కొండ ఘాట్ వద్ద కూడ ప్రమాదాలు జరుగుతున్నాయి. మైదుకూరు-పోరుమామిళ్ల వెళ్లే వాహనాలు కూడ ఇదే పరిస్థితి ఏర్పడింది. అక్కడక్కడ హెచ్చరికబోర్డులు ఏర్పాటుచేసి ప్రమాదాలకు గురికాకుండా అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడే విశయంలో అధికారులు నిర్వక్ష్యం వహించవద్దని ప్రజలు కోరుతున్నారు. రోడ్లపై గుంతలను పూడ్చే కార్యక్రమంచేపట్టాలని ప్రమాదాలకు గురికాకుండా చూసుకోవాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వద్ద మురికినీరు నిల్వ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వద్ద ఎస్ఎఫ్ఐ బృందం పర్యటన చేశారు. ఈ సంధర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గండి సునీల్‌కుమార్ మాట్లాడుతూ హాస్పిటల్ వద్ద మురికినీరు అంతా నిల్వ ఉండి అనారోగ్యపాలు చేస్తుందని, గ్రామ ప్రజలు ప్రభుత్వ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినప్పటికి అధికారులు స్పందించడం లేదన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వం క్యాంపులు పెట్టి మరి ప్రజలకు తెలియజేస్తుందని, మరి ఇక్కడేమో డాక్టర్లు ప్రతిరోజు హాస్పిటల్‌కు వెళ్లేటప్పుడు ఆ దారిలోనే వెళుతున్న కూడ ఆ మురికినీరు చూసి కూడ సమస్యను పట్టించుకోవడం లేదని అన్నారు. చిన్నపాటి వర్శానికి కాలువల నుండి హాస్పిటల్ ముందు నిల్వ ఉన్నప్పటికి అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. గ్రామంలో పారిశుధ్య కార్మికులు రోడ్లను శుభ్రం చేయడం లేదని ఇప్పటికైన స్పందించి మురికినీటి సమస్యల లేకుండా చూడాలని వారు తెలిపారు. లేనిపక్షంలో హాస్పిటల్ వద్ద ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు కలివెల రాజశేఖర్, అల్లూరి సందీప్, సాయి, మోహన్‌లు పాల్గొన్నారు.

## తప్పుడు కేసులు పెట్టడం వైసీపీ ప్రభుత్వానికి అలవాటు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో తప్పుడు కేసులు పెట్టడం కోర్టు ద్వారా మొట్టికాయలు తినడం వైసిపి ప్రభుత్వానికి అలవాటుగా మారింది అన్నారు.అయ్యన్న పాత్రుడు కేసులో కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఉందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కడప పార్లమెంట్ అభ్యర్థి రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం గాయత్రి టవర్‌లోని తన సొంత కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తప్పుడు కేసులు పెట్టి కేసులు తప్పు దావా పట్టి విధంగా చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో సీఐడీ వ్యవస్థ ఓన్లీ తెలుగుదేశం పార్టీ నాయకుల కోసమే పని చేసే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. దేశద్రోహి దొంగ లాంటి వాళ్లకు కోసం ప్రయత్నిస్తున్నట్లు అర్థరాత్రి గోడ దూకి అయ్యన్నపాత్రుని అరెస్టు చేయడం చాలా దుర్మార్గమన్నారు.ఎక్కడ తెలుగుదేశం పార్టీ నాయకుడు ప్రశ్నిస్తారో అక్కడ సిఐడి పోలీసులు కేసులు పెట్టి వారిని ఇబ్బంది పెడుతున్నారన్నారు.ఎన్ని కేసులు పెట్టిన భయపడకుండా ఎదురు తిరిగి ప్రజల పక్షాన నిలబడతామన్నారు.అంతే కాకుండా రాబోయే రోజుల్లో తప్పు చేసిన అధికారులను కూడా చర్యలు ఉంటాయన్నారు.వివేకానంద రెడ్డి హత్య కేసు షర్మిల వాంగ్మూలం నుంచి ప్రజల దృష్టి మరణించేందుకు అయ్యన్నపాత్రునిపై కేసును బనాయించి అరెస్టు చేయడం బాధాకరమన్నారు.

## దొమ్మలపాటి రమేష్ నాయకత్వంలో ముందుకెళ్లాలని చంద్రబాబు ఆదేశం

విశాలాంధ్ర - మదనపల్లె : మదనపల్లి నియోజకవర్గంలో 2024 ఎన్నికల్లో దొమ్మలపాటి రమేష్ నాయకత్వంలో తెలుగుదేశం దేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించి చంద్రబాబు నాయుడుకు కానుకగా అందిస్తామని రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ప్రకటించారు.శుక్రవారం అమరావతిలో శుక్రవారం చంద్రబాబు నాయుడుతో మదనపల్లి ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ తో జరిగిన వన్ టు వన్ కార్యక్రమంలో నియోజకవర్గంలో జరుగుతున్న కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేయడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ నందు శుక్రవారం సాయంత్రం బాణా సంచా పేల్చి,దొమ్మలపాటి రమేష్ కటౌట్ వద్ద పుష్పగుచ్చాలు పెట్టి ఆయన నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు.

## డ్రగ్స్ ఇన్స్‌పెక్టర్ కార్యాలయాన్ని మార్చొద్దు: ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు నియోజిక వర్గం నుండి ఔషధ తనిఖీ కార్యాలయాన్ని పులివెందులకు మార్చుకోవాలన్న నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని అఖిలభారత యువ జన సమాఖ్య(ఏఐవైఎఫ్) నాయకుడు నాగరాజు డిమాండ్ చేశారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి తన సొంత నియోజికవర్గమైన పులివెందులను అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ప్రొద్దుటూరు నియోజికవర్గానికి సంబంధించిన డ్రగ్ ఇన్స్‌పెక్టర్ కార్యాలయాన్ని తమ ప్రాంతానికి మార్చుకోవడం సిగ్గుచేటన్నా రు. ఏదైనా ఒక ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలి అంటే ఆ ప్రాంతంలో కొత్త కార్యాలయాన్ని ఏర్పాటుచేసి అధికార యంత్రాగాన్ని భర్తీ చేయాల్సిఉంటుందని అన్నారు. అధికారంలో ఉన్నటువంటి వైకాపా ప్రభుత్వం అనాలోచితమైన నిర్ణయాలు తీసుకుంటూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం సిగ్గుచేటని, అలాగే ప్రొద్దుటూరు ఆర్డీఓ కార్యాలయ బాధ్యతలను కూడ కుదించాలనే ప్రయత్నంలో భాగంగా కుట్ర జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ ప్రొద్దుటూరు నియోజికవర్గం కార్యకర్తలు, నిరుద్యోగులు వెంకట్, రమేష్, అశోక్, తేజ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు పటిష్ట చర్యలు

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో నగరకమిషనర్ రాజశేఖర్ నగర చైర్ పర్సన్ మార్పూరి మేరీ అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పి. రవి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కమలాపురం ఎమ్మెల్యే రవి రెడ్డి మాట్లాడుతూ రూ. 93 కోట్ల 49 లక్షలకు సంబంధించిన అభివృద్ధి పనులకు గట్టి చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. నగర పంచాయతీలో పలు అభివృద్ధి పనులకు సహకరించి కౌన్సిల్ సమావేశం ఆమోదం తెలియజేశారు. నగర పంచాయతీ వాటర్ సరఫరాకి రూ.58 కోట్ల 28 లక్షలు, రోడ్లు - డ్రైన్స్‌కు రూ.18 కోట్ల 60 లక్షలు వర్షానికి సంబంధించిన రెండు వంకలకు రూ.8 కోట్ల , నగర అభివృద్ధి కొరకు సెంటర్ డివైడర్స్, ఆర్చ్ నిర్మాణం కొరకు రూ. 5 కోట్ల 70 లక్షలు నగర పంచాయతీ నూతన బిల్డింగ్ నిర్మాణం కొరకు రూ.3 కోట్ల నగర పంచాయతీ అభివృద్ధి కొరకు కేటాయించడం నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. నగర ప్రజల యొక్క ఫిర్యాదులో భాగంగా దివంగత వైఎస్ఆర్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు కౌన్సిలర్ తీర్మానం ఆమోదం తెలిపారు. అంతేకాక తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ బాబు, రఫీలు సమావేశంలో వార్డు పరిధిలోని సమస్యలను ఎమ్మెల్యే రవి రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు, వెంటనే విద్యుత్ జిల్లా అధికారికి చరవాణి ద్వారా ట్రాన్స్‌ఫారం ఏర్పాటు చేయాలని కమలాపురం రెగ్యులర్‌గా విద్యుత్ ఏఈ ఏర్పాటు చేయాలని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో జరిగే పనులన్నీ త్వరితగతిన పూర్తయితే ఒక మోడల్ నియోజకవర్గంగా తయారవుతుంది. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం: పలు అంశాలపై చర్చిస్తూ ఉండగా గ్రామ చావిడి వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటుకు కౌన్సిల్ సమావేశంలో చర్చిస్తుండగా అదే వార్డ్ కౌన్సిలర్ భర్త నీలం నరేంద్ర పొట్టి శ్రీరాములు విగ్రహ ఏర్పాటుకు వ్యతిరేకించారు. అక్కడ గ్రామ మొత్తానికి సంబంధించి ఎప్పటినుండో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని కావున పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటుకు ససేమీర ఒప్పుకునేది లేదన్నారు. కౌన్సిలర్ భర్తకు కో ఆప్షన్ మెంబర్ సురేష్ కు మధ్యలో మాటలు కొనసాగాయి. ఎమ్మెల్యే కలుగజేసుకొని ఈ అంశాన్ని పున: పరిశీలించాలని అధికారులకు తెలియజేశారన్నారు. అంతకుముందే కౌన్సిల్ సమావేశం అజెండాను సీనియర్ అసిస్టెంట్ రాము చదివి వినిపించగా చైర్ పర్సన్ మార్పూరి మేరీ ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మెన్లు మహమ్మద్ సాదిక్, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు, నగర పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠినచర్యలు

విశాలాంధ్ర-పుల్లంపేట : ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తాహసీల్దార్ నరసింహకుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత వీఆర్‌ఓలపై ఉందన్నారు. మండలంలో ఎక్కడైనా భూ ఆక్రమణలు జరిగితే వెంటనే ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైతే వీఆర్‌ఓలు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం ఆన్‌లైన్‌కు సంబంధించి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా త్వరితగతిన పూర్తి చేయాలని వీఆర్‌ఓలను ఆదేశించారు.

# మహా మనిషికి ఘన నివాళి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కందుల గ్రూప్ విద్యాసంస్థల అధినేత,మాజీ ఎమ్మెల్సీ, కడప నియోజకవర్గ శాసనసభ్యులు, విద్యా, పారిశ్రామికవేత్త కీర్తి శేషులు కందుల శివానంద రెడ్డి గారి ద్వితీయ వర్ధంతిని కళాశాల కే ఎస్ ఎన్ ఆర్ ఘాట్ ప్రాంగణంలో నేడు అనగా 4 నవంబర్ 2022 వ తేదీన శుక్రవారం కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ మరియు ట్రెజరరీ వారి సతీమణి శ్రీమతి కందుల రాజేశ్వరమ్మ మాట్లాడుతూ నేడు మా మధ్య భౌతికంగా లేకపోయినా వారి యొక్క ఆశయాలను గుర్తు చేశారు. కళాశాల అభ్యున్నతికై అహర్నిశలు కృషి చేశారని తెలియజేస్తూ తనయులు ముందుండి ప్రత్యేక చొరవతో అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం కేఎస్ఎన్ఆర్ ఘాట్లో వారి ఆత్మ శాంతికై కాశి సోదరీమణుల (హైదరాబాదు) వారు విచ్చేసి భగవద్గీతను 18 అధ్యయనాల పారాయనాన్ని ఆలపించారు. కళాశాల మాజీ మేనేజింగ్ డైరెక్టర్ కీర్తిశేషులు కందుల శివానందరెడ్డి గారి జ్ఞాపకార్థం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, మరియు భోగా పార్వతమ్మ బ్లడ్ బ్యాంక్ రిమ్స్ కడప వారి సంయుక్త ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు రామముని రెడ్డి, కడప వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అఫ్జల్ ఖాన్, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో మరియు రాజంపేట పార్లమెంట్ సభ్యులు ఆర్. శ్రీనివాసుల రెడ్డి, మిత్రులు, శ్రేయోభిలాషులు, పలువురు రాజకీయ నాయకులు, కే ఓ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ వెంకట శివారెడ్డి సెక్రటరీ లిఖిత రెడ్డి ప్రిన్సిపాల్స్, వివిధ విభాగాల అధిపతులు,భోగా పార్వతమ్మ బ్లడ్ బ్యాంక్ ప్రెసిడెంట్ జి. చిన్న ఓబుల్ రెడ్డి , జనరల్ సెక్రటరీ ఎం. వెంకటరెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏ .నాగేశ్వరరావు , బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ రిమ్స్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ , కళాశాల ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త జె.సురేష్ బాబు కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్సు వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: ప్రభుత్వ ఆదేశాల మేరకు పులివెందుల పట్టణంలో శుక్రవారం విజిలెన్సు వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆ మేరకు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డిలు విజిలెన్సు విభాగంపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రభుత్వ ఆదేశానుసారం నిబంధనలకు లోబడి విధులు నిర్వహిస్తామని సిబ్బంది చేత ప్రమాణం చేయించారు.

## అంటువ్యాధులతో ఇబ్బంది పడుతున్న ప్రజలు :సీపీఐ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : మండలంలో 17 పంచాయితీలలో ప్రజలు అంటు వ్యాధులతో మంచాలెక్కు తు న్నారని, పంచాయతీ అధికారులుగాని, పాలకులు గాని, పట్టించుకోవడం లేదని ,సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్‌లు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు. మాట్లాడుతూ గత పది రోజుల నుండి అకాల వర్షాలు కురుస్తుండటంతో వర్షపు నీళ్లు బయటికి పోయే దారులు లేక ఇంటి ముంగిళ్ళ మధ్య నిలిచి, వాటిపై దోమలు స్వైరవిహారం చేస్తూ వ్యాధులు కలిగిస్తున్నాయన్నారు. ఈ దోమల వలన ప్రజలు జ్వరం, జలుబు, దగ్గుతో బాధపడుతూ ఆసుపత్రుల పాలవుతున్నారన్నారు. దీనిని అదునుగా భావించిన ప్రైవేట్ ఆసుపత్రుల యజమానులు అనేక రకరకాల పరీక్షలతో దోపిడీ చేస్తున్నారన్నారు. వెంటనే పాలకులు, అధికారులు స్పందించి గ్రామాల్లో వైద్యశిభిరాలను ఏర్పాటు చేసి వ్యాధులు ప్రబలకుండా చికిత్స లు అందించాలని కోరారు. 17 పంచా యతీల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించి, పాగింగ్, స్ప్రేయింగ్ చేయించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దిబ్బలు, మురికి కుంటలు, కాలువలు వద్ద పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అనంతరం ఎంపీడీవో నూర్జహాన్ బేగంకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కేశవ, బెల్లం బాషా, శ్రీనివాసులు, యోహాన్, చెన్నయ్య, రాజా, పాల్గొన్నారు.

## అధిక ప్రయాణికులతో ప్రమాదం: రూరల్ సీఐ

విశాలాంధ్ర - మైలవరం : ఆటోలలో అధికంగా ప్రయాణికులతో ప్రయాణం ప్రమాదమని జమ్మలమడుగు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటకొండారెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం మండల పరిధిలోని చిన్నకొమెర్ల గ్రామం వద్ద ఆటోలలో పరిమితికి మించి అధికంగా ప్రయాణికులతో ఉన్న ఆటోలను తనిఖీ చేసి, జరిమానాలు విధించారు. ఆటోలో అధికంగా కూలీలను మరియు ప్రయాణికులతో ప్రయాణం అత్యంత ప్రమాదకరమని, ప్రమాదా లు జరిగే అవకాశం ఎక్కువని హెచ్చరించారు.వాహనాల తనిఖీలలో భాగంగా సరియైన పత్రాలు లేని పలు వాహనాలకు 10,250 రూపాయలు జరిమానా విధించారు.ప్రతి రోజు వాహనా ల తనిఖీలు వుంటాయని అధిక ప్రయాణికులతో ప్రయాణించే ఆటోలకు భారీ స్థాయిలో జరిమానాలు వుంటాయని సర్కిల్ ఇన్స్పెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తలమంచిపట్నం సబ్ ఇన్స్పెక్టర్ గోపినాథ్ రెడ్డి మరియు స్టేషన్ సిబ్బందిపాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన బ్రహ్మంగారి జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయం నందు ఘనంగా బ్రహ్మంగారి చతుర్దశోత్తర చతుశ్శత (414) జయంతి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఉదయం తెల్లవారుజాము నుండే సుబ్రభాత స్తోత్రపారాయణము, వేద్యస్వస్తి ఉపనిషత్, ఉదయం 7గంటలకు వాయుద్వాల పూర్వకంగా తీర్థనయనం, మంగళతోరణాద్యలం కరణలు నిర్వహించారు. నేడు ఉదయం 5గంటలకు సుప్రభాత సేవలపారాయణం, 8గంటలకు అవాహిత పూజలు, సర్వదేవతా హోమములు, 9గంటలకు వీరబ్రహ్మేంద్రస్వాముల వారి చతుర్దశోత్తర చతుశ్శత 414అత్యంత అంగరంగ వైభవంగా జయంతోత్సవములు నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రతిష్టించి శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వాముల వారి పార్కులో వెలసి ఉన్న శిలామూర్తికి విశేశ క్షీరాభిషేకం, పంచామృత అభిషేకం, ఏకదశా త్తోర చతుశ్శత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ రోజు అంగరంగ వైభవంగా ఆలయం ఫిట్‌పర్సన్ శంకర్‌బాలాజి ఆధ్వర్యంలో మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ప్రత్యేక హోమం కార్యక్రమంలో దివంగత మఠాధిపతులు కుమారులు పెద్దభార్య కుమారులు, చిన్నభార్య కుమారులు ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలపై పార్లమెంట్‌లో గళం విప్పాలి

### విజయవాడ ఎంపీ కేశినేని నానికి టీఎన్‌టీయూసీ వినతి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్రంలో అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పార్లమెంట్‌లో గళం విప్పాలని టీఎన్‌టీయూ సీ జిల్లా అధ్యక్షులు కుతుబుద్దీన్ డిమాండ్‌చేశారు. శుక్రవారం విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని నానిని కలిసి కార్మికులు ఎదుర్కుంటున్న సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకువెల్లారు. రాష్ట్రంలో కార్మికులు అనేక సమస్యలతో సతమవుతున్నతున్నారని, పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడ్తున్నారన్నారు. ప్రధానంగా భవననిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని, ఇసుక లేక పేదలు ఇళ్లు కట్టుకునే పరిస్థితి లేదన్నారు. కార్మిక సంక్షేమానికి కేటాయించిన నిధులు పక్కదారి పట్టాయన్నారు. భవననిర్మాణ కార్మికులు, ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికుల పిల్లలకు కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలన్నారు. ఆడపిల్ల వివాహానికి రూ.1లక్ష ప్రభుత్వం ఇవ్వాలని కార్మికులం దరికి పక్కాగృహాలు ప్రభుత్వమే నిర్మించిఇవ్వాలన్నారు. ప్రమాదవ శాత్తు మృతిచెందిన కార్మికులకు రూ.20లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. రాష్ట్రంలో కార్మికులు పడ్తున్న ఇబ్బందులను పార్లమెంట్ దృష్టికి తీసుకెల్లాలని డిమాండ్ చేస్తూ వినతిని అందించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైయస్ఆర్ కడప జిల్లా



## సీపీఐ నాయకులకు మెమెంటోలు అందజేసిన రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**విశాలాంధ్ర-కడప రూరల్ :** భారత కమ్యూనిస్టు పార్టీ 24 జాతీయ మహాసభల ఆహ్వాన సంఘం ముగింపు సమావేశం శుక్రవారం విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాసభల్లో సహకరించినందుకు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్.నాగసుబ్బారెడ్డి, రామయ్య, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బషీరున్నిసా, సీపీఐ నగర కార్యదర్శి ఎన్. వెంకటశివలకు సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ కె.రామకృష్ణ మెమెంటోలను అందజేసి వారిని అభినందించారు. ఈ సందర్భంగా మెమెంటోలు అందుకున్న వారు మాట్లాడుతూ దేశంలో ఈ రోజు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం విభజించు పాలన, ప్రైవేటీకరణ, నిత్యావసర ధరలు పెంపు వలన దేశం చిన్న భిన్నం అయిందన్నారు. త్వరలోనే ఎర్ర జెండా మరిన్ని పోరాట పటిమలతో దేశాన్ని కాపాడుతుందని దీని కోసం తాము సర్వశక్తులు పోరాడి సాధిస్తామని కొనియాడారు.

# ఆర్టీపీపీలో కొనసాగిన నిరసన

### జెన్‌కో అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే - ఉద్యమానికి 72 గంటలు విరామం- రాజకీయ పార్టీలు స్పందించాలి

**విశాలాంధ్ర-యర్రగుంట్ల :** ఇక్కడికి సమీపంలోని రాయల సీమ థర్మల్ పవర్ ప్రాజెక్టులో (ఆర్టీపీపీ) కాంట్రాక్టు కార్మి కులు, భూ నిర్వాసితుల ఆందోళన కార్యక్రమం శుక్రవారం ఉదయం 11 గంటల వరకు కొనసాగింది. నెల్లూరు థర్మల్ కర్మాగారం నుండి ఆర్టీపీపీలో విధుల్లో చేరేందుకు 39 మంది కార్మికులు గురువారం ఇక్కడికి రావడం..ఇక్కడి కార్మికులు వారి రాకను వ్యతిరేకించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో రెండు బృందాలుగా విడిపోయిన కార్మికులు ప్రధాన పరిశ్రమ ద్వారం వద్ద 600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి యూనిట్ ద్వారం వద్ద ధర్నాకు దిగారు. పరిశ్రమలో పరిస్థితి ఒకింత ఉద్రిక్తంగా మారింది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆయా చోట్ల బైఠాయించిన కార్మికుల వద్దకు స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి చేరుకొని వాస్తవ పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. 600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి యూనిట్ ద్వారం వద్ద ఉన్న పరిశ్రమ చీఫ్ ఇంజనీర్ మురళీకృష్ణ కూడా ఆందోళనకారులతో చర్చలు జరిపారు. ఎమ్మెల్యే కార్మికులతో పాటు నేలపై కూర్చుని జెన్‌కో ఉన్నతాధికారులతో సెల్‌ఫోన్ ద్వారా ఇక్కడి సమస్యపై మాట్లాడారు. అనంతరం ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ విషయంపై నిర్ణయం తీసుకునేందుకు సమయం ఇవ్వాలని ఉన్నతాధికారులు కోరినట్లు కార్మికులకు వివరించారు. కనీసం మూడు రోజుల పాటు వ్యవధి ఇవ్వాలని ఆయన కోరారు. అప్పటికి కూడా సమస్యను పరిష్కరించని పక్షంలో తిరిగి ఉద్యమబాట పట్టవచ్చునని ఎమ్మెల్యే కార్మికులకు సూచించారు. తన మద్దతు కూడా ఉద్యమానికి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అంతవరకు నెల్లూరు నుండి వచ్చిన కార్మికులు విధులలో చేరే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.

**ఉద్యమానికి 72 గంటలు విరామం:** ఇదిలా ఉండగా ఆర్టీపీపీ 600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి యూనిట్ నిర్మాణానికి సున్నపురాళ్లపల్లె, ఇల్లసిద్ధాయపల్లె, కలమల్ల గ్రామాలకు చెందిన రైతులు సుమారు 160 ఎకరాల వరకు భూమిని ఇచ్చి ఉన్నారు. అప్పటి నుండి వారు భూ నిర్వాసితుల పేరిట పరిశ్రమలో ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్న సంగతి విదితమే. ఇలాంటి నేపథ్యంలో గోరుచుట్టుపైరోకటిపోటులా నెల్లూరు థర్మల్ కేంద్రం నుండి 39 మంది బదిలీపై ఇక్కడికి రావడాన్ని వీరు జీర్ణించుకోలేకపోతున్నారు. ఎన్నో ఏళ్లుగా కాంట్రాక్టు కార్మికులుగా ఈ పరిశ్రమలోపనిచేస్తున్న వారు తమను రెగ్యులర్ చేయాలని కోరుతున్న విషయం కూడా తెలిసిందే. విపక్ష నేత హోదాలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాము అధికారంలోకి రాగానే కాంట్రాక్టు కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని ఇచ్చిన హామీని వీరు గుర్తుచేస్తున్నారు. అయితే పాలకవర్గం నుండి ఎలాంటి స్పందన లేదు. హఠాత్తుగా నెల్లూరు నుండి ఇక్కడికి కార్మికులు రావడంతో ఆర్టీపీపీలో ఒకింత ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని చెప్పవచ్చు. తాజాగా జెన్‌కో అధికారులు ఏ నిర్ణయం తీసుకుంటారో మరో 72 గంటల పాటు వేచిచూడక తప్పదు. ఉన్నతాధికారులు ఇక్కడి భూ నిర్వాసితులకు, కాంట్రాక్టు కార్మికులకు సానుకూలమైన నిర్ణయం తీసుకోని పక్షంలో కార్మికులు పెద్ద ఎత్తున ఉద్యమించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. నిజానికి ఆర్టీపీపీ సమస్యపై జిల్లాలోని అన్ని రాజకీయ పక్షాలు స్పందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. భూములు కోల్పోయిన వారికి, కాంట్రాక్టు కార్మికులు అరకొర వేతనాలతోనే దుర్భర జీవితాలు వెళ్లదీస్తున్న కార్మికులకు అండగా నిలవాల్సిన బాధ్యత అన్ని పార్టీలపై ఉంది. లేనిపక్షంలో ఈ సమస్యపై ప్రభుత్వం మొండిగా వ్యవ హరించే ప్రమాదం నెలకొంది. కాగా ఎమ్మెల్యే వెంట ఎర్రగుంట్ల జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య కూడా ఉన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## రేషన్ పంపిణీ తనిఖీ

**విశాలాంధ్ర-పులివెందుల టౌన్:** పట్టణ పరిధిలోని నగరిగుట్ట ప్రాంతంలో రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ హోల్ గంగాధర్ రెడ్డి పరిశీలించారు. ప్రతి రేషన్ వినియోగదారుడికి రేషన్ అందేలా చూడాలని రేషన్ డీలర్,ఆపరేటర్‌లను సూచించారు. ఎవ్వరైనా రేషన్‌కు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హోలు గంగాధర్‌రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈ పంట నమోదు జాబితా విడుదల

**విశాలాంధ్ర-వేముల:** వేముల మండలంలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులు నమోదు చేసుకున్న పంట ముసాయిదాను శుక్రవారం వ్యవసాయాధికారి చెన్నారెడ్డి విడుదల చేశారు. ఆ మేరకు ఆయన పెద్ద జూటూరు, వి కొత్తపల్లె గ్రామాల రైతు భరోసా కేంద్రాలలో పంట నమోదు జాబితా పరిశీలనపై గ్రామ సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రెవెన్యూశాఖ అనుసంధానంతో క్షేత్రస్థాయిలో పంట నమోదు ప్రక్రియను పూర్తిచేశామన్నారు. రైతులు కూడా వారి వివరాలను జాబితాలో పరిశీలించుకోవాలని తెలిపారు. ఈ నమోదు ప్రక్రియలో ఏవైనా పొరబాట్లు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని రైతులను కోరారు. కార్యక్రమంలో ఆయా ఆర్‌బికె ఇన్‌చార్జిలు శివప్రసన్న, లలిత, లక్ష్మిదేవి రైతులు పాల్గొన్నారు.

## డ్రోన్ ఉపయోగంపై రైతులకు అవగాహన

**విశాలాంధ్ర-లింగాల:** వ్యవసాయరంగంలో డ్రోన్ ద్వారా పంటలకు పెస్టిసైడు మందుల పిచికారి చేసే విధానంపై శుక్రవారం పెద్దకుడాల గ్రామంలో వ్యవ సాయ శాఖ ఆధ్వర్యంలో రైతు లకు అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసా యాధి కారి రమేష్ మాట్లాడుతూ వ్యవసాయరంగంలో ఆధునిక పరికరాలను ఉపయోగించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం రాయితీపై డ్రోన్ పరికరాలను పంపిణీ చేస్తుందన్నారు. ఆ మేరకు రైతులకు క్షేత్రస్థాయిలో పెస్టిసైడు మందుల పిచికారి విధానంపై అవగాహ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఆసక్తిగల రైతులకు 40శాతం రాయితీపై డ్రోన్‌లను అందజేస్తామన్నారు. అగ్రికల్చర్ బిఎస్సీ చేసిన వారికి 50శాతం రాయితీ అందిస్తామన్నారు.

## చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

**విశాలాంధ్ర -మైలవరం :** ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహనా పెంచుకోవాలని న్యాయవాదులు సూర్యా పెద్దిరాజు యాదవ్,రవి లు అన్నారు. జమ్మలమడుగు జూనియర్ సివిల్ జడ్జి బాబాఫకృద్దీన్ ఆదేశాల మేరకు శుక్రవారం సాయంత్రం మండల పరిధిలో ఉన్న దొమ్మరానంద్యాల గ్రామంలోని చౌడేశ్వరి ఆలయం వద్ద ప్రజలకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరు చట్టాలపై అహవగాహన ఉంటే సమస్యల పరిష్కారం సులభంగా ఉంటుందని తెలిపారు. మహిళలు, ట్రాఫిక్, మోటారు వాహనాల చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

## ఘనంగా ఆలయ వార్షికోత్సవం

**విశాలాంధ్ర-దువ్వూరు :** మండల పరిధిలోని చల్లబసాయపల్లెలో శ్రీ అభయాంజనేయస్వామి ఆలయ తృతీయ వార్షికోతవాన్ని ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా స్వామికి ఉదయం కలశ స్థాపన, గణపతి పూజ, రుద్రహోమం నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వార్షికో త్సవంలో భాగంగా బండలాగుడు పోటీలను నిర్వ హించారు. మొదటి బహుమతి రూ.40 వేలు నం ద్యాల జిల్లా బనగాన పల్లె మండలం కానాల గ్రామా నికి చెందిన ఎద్దు గెలు పొందాయి. రెండో బహుమతి రూ.30వేలు నంద్యాల మండలం, భీమవరం గ్రామానికి చెందిన జేకే రెడ్డి ఎద్దు, తృతీయ బహుమతి రూ.20 వేలు చక్రాయ పేట గ్రామానికి చెందిన రవీంద్రారెడ్డి ఎద్దు గెలుపొందాయి.

## రూ.4కోట్లతో రహదారి మరమ్మత్తులు

**విశాలాంధ్ర-రాజుపాళెం :** వేంపల్లె నుంచి ప్రొద్దుటూరు, రాజుపాళెం మీదుగా చాగలమర్రి వరకు దెబ్బ తిన్న రోడ్డుకు రూ.4కోట్లతో మరమ్మతులు చేప డుతున్నారు. ఈ దారి నేషనల్ హైవే కావడంతో నేషనల్ హైవే అధికారులు రోడ్డులో ఉన్న గుం తలను పూడ్చి వేస్తున్నారు. ప్రస్తుతం తారు రోడ్డు వేయడంతో ఈ రోడ్డు ఎంతో అందగా రూపుదిద్దుకుంది. ఈ రహదారిలో మరమ్మతు పనులు చేపట్టడంతో వాహనదారులు సం తోషం వ్యక్తం చేస్తున్నారు. త్వరలో వేంపల్లె నుంచి చాగలమర్రి వరకు నాలుగు లైన్ల పనులు చేపడు తామని నేషనల్ హైవే అధికారులు చెప్పారు.

## అధికారులు అండదండలతోనే ఇసుక అక్రమ రవాణా

**విశాలాంధ్ర - కమలాపురం :** స్థానిక రైల్వే గేట్ సమీపంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి .జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఖాదర్ బాషా టిడిపి నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అధికారులు అండదండలతోనే ఇసుక అక్రమ రవాణా అరికట్టడంలో అధికారులు పూర్తి వైఫల్యం అయ్యారన్నారు. చాపాడు మండలం వెదురూరు రెవెన్యూ గ్రామంలో ఏర్పాటుచేసిన ఇసుక క్వారీ అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా ప్రతిరోజు వందలాది లారీలు, ట్రాక్టర్లు, పెద్ద పెద్ద భారీ యంత్రాలతో రాత్రింబగళ్లు తేడా లేకుండా అక్రమంగా ఇసుక తరలించడాన్ని గమనించిన కమలాపురం టిడిపి నాయకులు గత 20 రోజుల క్రితం క్వారీని మీడియా వారితో పరిశీలించడం జరిగింది అక్కడికి వెళ్లి చూడగా విస్తురు పోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ క్వారీ పైన చర్యలు తీసుకొని మీ నిజాయితీ నిరూపించుకోవాల్సిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైతు అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి, జిల్లా బీసీ ఉపాధ్యక్షుడు, గండి నారాయణ యాదవ్, శంకర్ యాదవ్, గోపాల్ యాదవ్, కమలాపురం పట్టణ టిడిపి నాయకుడు శీను, పాల్గొన్నారు.

## 8న అన్నదానం, దుప్పట్ల పంపిణీ



**విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ :** వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధరంలో కొత్త కలెక్టర్ ఆఫీస్ నందున ప్రపంచ వికలాంగుల దినోత్సవం డిసెంబర్ 8వ తారీఖున ఘనంగా నిర్మించాలని కడప వైఎస్ఆర్ ప్రెస్ క్లబ్ నందున వికలాంగుల దుప్పట్లు పంపిణీ అన్నదానము మొదలగు కార్యక్రమాలు జరుగును కావున జిల్లాలోని వికలాంగుల అందరూ జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నాం ఇట్లు రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నం సుబ్బయ్య యాదవ్ జిల్లా అధ్యక్షుడు మాతయ్య అంజి బాబు పుల్లయ్య ఆంధ్రయ ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాతయ్య అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు రెడ్డయ్య తదిరులు పాల్గొన్నారు.

## ఆశ్రమవాసులకు అన్నదానం

**విశాలాంధ్ర-వేంపల్లె:** వేంపల్లె పంచాయతీ పరిధిలోని మధర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో శుక్రవారం ఆశ్రమ వాసులకు అన్నదానం నిర్వహించారు. బలిజ సంఘం అధ్యక్షుడు నంబూరు కుళాయప్ప అల్లుడు శివ ప్రసాద్ పుట్టిన రోజు సందర్భంగా అన్నదానంతో పాటు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. . ఈ కుళాయప్ప మాట్లాడుతూ తన అల్లుడు పుట్టిన రోజు వేడుకలను వృద్ధుల మధ్య నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, వారికి చేయూతనందించడంలో అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి, అనాథలను సహృదయతతో తోడ్పాటు నందించండంలో ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నంబూరు స్నేహలత, నంబూరు సుదర్శన్, ఎన్. సాయి, శ్రీధర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఫ్యాక్షన్ తోనే జీవితాలు నాశనం: రూరల్ సీఐ

**విశాలాంధ్ర -మైలవరం :** ఫ్యాక్షన్ తోనే జీవితాలు నాశనం అవుతాయని జమ్మలమడుగు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటకొండా రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం తెల్లవారుజామున మండల పరిధిలోని చిన్న కొమర్ల గ్రామంలో అనుమానిత ప్రాంతాలలో సిఐ వెంకటకొండారెడ్డి, తలమంచిపట్నం సబ్ ఇన్స్పెక్టర్ గోపినాథ్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి గ్రామంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గ్రామంలోని గడ్డివాములు మరియు పాడుబడ్డ ఇళ్లలో తనిఖీలు చేశారు. అనంతరం సిఐ కొండారెడ్డి మాట్లాడుతూ ఘర్షణలకు దిగితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని, గ్రామంలో ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. చిన్న చిన్న సంఘటనలే ఫ్యాక్షన్ ను దారితీస్తాయని కాబట్టి అందరు ఓర్పు, సహనంతో సామరస్యంగా సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తలమంచిపట్నం సబ్ ఇన్స్పెక్టర్ గోపినాథ్ రెడ్డి, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంబటూరు గ్రామంలో పోలీసులు విస్తృత తనిఖీ

**విశాలాంధ్ర - కమలాపురం :** మండల పరిధిలోని సంబటూరు గ్రామంలో స్థానిక ఎస్సై చిన్న పెద్దయ్య ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు కార్యక్రమానికి శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా కమలాపురం ఎస్సై చిన్న పెద్దయ్య మాట్లాడుతూ జిల్లా ఎస్.పి. కే.కే.ఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామం సంబటూరు లో పోలీస్ సిబ్బందితో తనిఖీలు నిర్వహించామన్నారు. గ్రామంలో అణువణువూ క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించిన ఎస్సై తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక.. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యారంగంలో అగ్రగామి

**విశాలాంధ్ర-యర్రగుంట్ల :** దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోటీపడుతూ విద్యారంగంలో మన రాష్ట్రం తొలిసారిగా లెవల్-2 గ్రేడింగ్‌ను సాధించడం వైసీపీ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ షాహీద్ అన్నారు. శుక్రవారం ఆయన ఇక్కడి పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ 2020-21కి సంబంధించి కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రేడింగ్ అంశంలో ఏ ఒక్క రాష్ట్రానికి లెవల్-1 గ్రేడింగ్ దక్కలేదని ఆయన గుర్తుచేశారు. మన రాష్ట్రంతో పాటు మరో 5 రాష్ట్రాలకు లెవల్-2 కింద గ్రేడ్‌ను కట్టబెట్టడం ఇక్కడి విద్యారంగంలో తీసుకున్న సంస్కరణల ఫలితమేనన్నారు. ఈ కారణంగానే నాలుగు స్థాయిలు అధిగమించి ఏకంగా రెండవ స్థానానికి చేరుకోవడం జరిగిందన్నారు. ఈ మూడేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై రూ.53వేల కోట్లు ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. 2014లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సమయంలో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 42లక్షలు ఉండగా ఆయన దిగిపోయే నాటికి ఈ సంఖ్య 37లక్షలకు దిగిందని గుర్తుచేశారు. ఈ ఏడాది విద్యార్థుల సంఖ్య 42లక్షలుగా ఉందని ఆయన చెప్పుకొచ్చారు. ఈ సమావేశంలో విద్యార్థి విభాగం నాయకులు ఎఎస్ అబ్దుల్ ఖాదర్ కూడా పాల్గొన్నారు.

## ప్రజలను అన్నివిధాల మోసం చేసిన వైసీపీ ప్రభుత్వం

**విశాలాంధ్ర-పెద్దముడియం:** పెద్దముడియం మండలం పెద్ద పసుపుల గ్రామంలో జమ్మలమడుగు తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి దేవగుడి భూపేష్ రెడ్డి రెండవ రోజు బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు.మొదటగా గ్రామంలోని మాధవ రాయ స్వామి, శివాలయంలను సందర్శించి పూజలు నిర్వహించి టెంకాయ కొట్టిన అనంతరం యువకులు మహిళలు నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం దోచుకొని దాచుకోవడంలో పెట్టిన శ్రద్ధ రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించడంలో పెట్టలేదని. మన జిల్లా వాసి ముఖ్యమంత్రి అయితే ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆశించి నమ్మి ఓట్లు వేసి గెలిపించిన ప్రజలను అన్నివిధాల మోసం చేసిందని వివరిస్తూ మళ్లీ మన రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఓట్లు వేసి వేయించి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జాంబాపురం రమణారెడ్డి, పెద్దపసుపల గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ముద్దన మల్లారెడ్డి, పుల్లారెడ్డి, కొండారెడ్డి,రాఘవ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి,సారాయి పుల్లారెడ్డి, రాజేష్ రెడ్డి, శ్రీకాంత్, నాగరాజ్ యాదవ్, హర్ష, చంద్ర, భాస్కర్,హబీబ్ ముల్ల,తాహిర్ ముల్ల, గురు యాదవ్, గురు శ్రీధర్,కొట్టం శేఖర్. సుదర్శన్ రెడ్డి,ఈశ్వరయ్య, మాజీ ఎంపీటీసీ సంజీవ్, ఆవుల రాజేష్, సాలు, సామీ దాసు, జైపాల్, విల్సన్, సుధాకర్, సూరి మరియు ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 8 నుంచి వైవియూ పీజీ నాలుగో సెమిస్టర్ పరీక్షలు

**విశాలాంధ్ర-కడప వైవీయూ :** యోగి వేమన విశ్వవిద్యాలయం మరియు అనుబంధ పీజీ కళాశాలల్లో ఎంఏ, ఎంకామ్, ఎంఎస్సీ, ఎంపీఈడీ నాలుగో సెమిస్టర్ చదివే విద్యార్థులకు ఈ నెల 8వ తేదీ నుంచి పరీక్షలను ప్రారంభించనున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ యన్. ఈశ్వర్ రెడ్డి తెలిపారు. మొదటి పేపరు 8వ తేదీన, రెండో పేపరు 10న, మూడో పేపరు 14న , నాలుగో పేపరు 16న, అయిదో పేపరు 18 వ తేదీన జరుగుతుందని వివరించారు. ఆయా తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష ఉంటుందన్నారు. కళాశాలలోని శాఖల్లో హాల్ టికెట్లు పొందాలని విద్యార్థులకు సూచించారు.

## క్లీన్ ఆంధ్రప్రదేశ్‌పై విద్యార్థులకు అవగాహన

**విశాలాంధ్ర-పులివెందుల టౌన్:** పట్టణ పరిధిలోని స్వామి వివేకానంద పాఠశాల విద్యార్థులకు శుక్రవారం క్లీన్ ఆంధ్రప్రదేశ్ ఆవశ్య కతపై అవగాహన కల్పించారు. మున్సిపల్ చైర్మన్ డా,వి వర ప్రసాద్, మున్సిపల్ కమిషనరు వి వి నరసింహ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ మురళీధర్‌లు తడిచెత్త పొడిచెత్త, హానికర వ్యర్థాలను వేరుచేసే పద్ధతిపై అవగాహన కల్పించారు. తడిచెత్త పొడి చెత్త హానికర చెత్త డస్ట్ బీన్స్ నందు వేరు చేసి పురపాలక చెత్త సేకరణ వాహనాలకు అందించడం, జంక్ ఫుడ్ వల్ల కలిగే నష్టాలు, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడడం వల్ల జరిగే నష్టాలు, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ, వ్యక్తిత్వవికాసం తదితర అంశాల గురించి వివరించారు. అలాగే , రోడ్లపై, కాలువలో ఖాళీ స్థలంలో చెత్త వేయకుండా మునిసిపల్ సిబ్బందికి అందించి స్వచ్ఛ పులివెం దుల సాధించడం కోసం విద్యార్థులు సహకరించాలని వారు కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ గీత ,స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాయలసీమను ప్రత్యేక రాష్ట్రంగా గుర్తించాలి: కుంచం

**విశాలాంధ్ర-పులివెందుల:** రాయలసీమకు ప్రత్యేక రాష్ట్రం ఎందుకు ఇవ్వకూడదో ఢిల్లీ పెద్దలు చెప్పాలని రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షుడు కుంచం వెంకటసుబ్బారెడ్డి ప్రశ్నించారు. డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీమను ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయడం ద్వారా మనకున్న వనరులను ఉపయోగించుకుని అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. సీమలో అపారమైన ఖనిజ నిక్షేపాలు ఉన్నాయన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు విషయమై దశాబ్దాల తరబడి తాను ఉద్యమాలు చేస్తున్నారన్నారు. సీఎం జగన్ మొదలుకుని ప్రధాని మోదీ వరకు రాయలసీమ ప్రత్యేక ఆవశ్య కతను వివరించానన్నారు. సీమ ప్రత్యేక రాష్ట్రం విషయమై అటు కేంద్రం ఇటు రాష్ట్రం మౌనం వహించడంలో ఆంతర్యమేమిటనీ కుంచం ప్రశ్నించారు. ఇక ఓర్పు, సహనం తనకు నశించాయని త్వరలో రాయలసీమ ప్రత్యేక రాష్ట్రం కోసం భవిష్యత్ కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు కుంచం వెల్లడించారు. వచ్చే ఏడాది నిర్వహించే శాసన మండలి ఎన్నికల్లో రాయలసీమ రాష్ట్ర సమితి తరుపున పోటీ చేసే అభ్యర్థులు విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తంచేశారు.

## శివానందరెడ్డికి ఘన నివాళి

**విశాలాంధ్ర-వేంపల్లె:** మాజీ శాసనసభ్యులు కందుల గ్రూప్స్ విద్యా సంస్థల అధిపతి అయిన కందుల శివానం దరెడ్డి రెండవ వర్ధంతి వేడుకలు స్థానిక కందుల ఓబుల్ రెడ్డి చారిటీస్ ఐటిఐలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ ప్రసాదరావు సిబ్బంది చంద్రశేఖర్ అమర్నాథ్ రెడ్డి ప్రభాకర్ నాయుడు ఉత్తమ రెడ్డి నర్సింహారెడ్డి, విద్యార్థులు శివానందరెడ్డికి నివాళులర్పించి ఆయన ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు ప్రిన్సిపల్ ప్రసా దరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో సాంకేతిక విద్యను పేద విద్యార్థులకు అందించడానికి కందుల శివానందరెడ్డి చేసిన కృషి అభినందనీయమని, భావితరాలకు ఇది ఆదర్శమన్నారు.

## పక్కాగృహాల లక్ష్యాలను పూర్తి చెయ్యండి

**విశాలాంధ్ర-సిద్దవటం :** పక్కాగృహాల నిర్మాణాల ఆలసత్వంపై పంచాయతీ కార్యదర్శులు కొన్ని కారణా లు చెప్పడంతో అందుకు స్పందిస్తూ తనకు కారణాలు చెప్పవద్దని పక్కాగృహాల లక్ష్యాలను పూర్తి చెయ్యాలని మండల ప్రత్యేక అధికారి ప్రభాకర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. మండలకేంద్రమైన సిద్దవటం స్థానిక మండలపరిషత్ కార్యాలయం లో శుక్రవారం పక్కగృహాలపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మండల వ్యాప్తంగా 10 గ్రామ సచివాలయాల పరిధిలో ఈ వారం వివిధ దశల్లో వున్న 84 పక్కాగృహాలను పూర్తి చేయించి లబ్ధిదారులకు రూ.28 లక్షలు మంజూరు చెయ్యాల్సి వుందన్నారు. జగనన్న లే ఔట్ కాలనీలలో గృహాలు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన వివిధ దశల్లో గృహ నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ట్రాన్స్ కో ఏఈ మాట్లాడుతూ జగనన్న లే ఔట్ కాలనీలలో నెలలోపు విద్యుత్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో పులిరామ్ సింగ్, ఎంపిడిఓ కార్యాలయం ఏఓ నాగభూషణం, ట్రాన్స్ కో ఏఈ జయచంద్ర, ఏపిఎం వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## 104ను సద్వినియోగం చేసుకోవాలి



**విశాలాంధ్ర- ఒంటిమిట్ట :** మండల కేంద్రమైన ఒంటిమిట్టకు సుదూర ప్రాంతంలో ఉన్న గ్రామీణ పల్లె ప్రజలు 104 సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఒంటిమిట్ట మండల పీహెచసీ డాక్టర్ శ్వేత అన్నారు. శుక్రవారం ఒంటిమిట్ట మండలంలోని మంటపంపల్లె పంచాయతీ, చింతరాచపల్లె పంచాయతీలో 104 సేవలు అందించారు. 104కు వైద్య పరీక్షలు చేసేందుకు డా.శ్వేత ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీ ఇంటి ముంగిటనే వైద్య సంచారవాహనం వస్తుందని రక్తహీనత గల మహిళలు, గర్భిణీ మహిళలు, బాలింతలు, చిన్న పిల్లలు, వృద్దులు, వయోవృద్దులు ఈ 104 సేవలను సద్వినియోగం చేసుకోవాలని తద్వారా మీ పొలం పనులు, కూలి పనులకు వెళ్లవచ్చున్నారు. ఒంటిమిట్ట పీహెచ్‌సీలో ఏ తరహాలో వైద్య పరీక్షలు ఉంటాయో అదే తరహాలో ఇక్కడ వైద్య పరీక్షలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రాజమ్మ, సుబ్బలక్షుమ్మ, ఏఎన్ఎం చంద్ర, బాలకొండమ్మ, 104 సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా



## విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరిస్తూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నపిల్లలకు విద్యను, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని, ఇతర సేవలను అందించాలని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ,ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటిలోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో రాయచోటి, లక్కిరెడ్డిపల్లె ఐ సి డి ఎస్ ల పరిధిలోని ఖాళీలుగా ఉన్న అంగన్వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలలో ఎంపికైన 23మంది అభ్యర్థులకు శుక్రవారం ఉద్యోగ నియామక పత్రాలును అధికారులుతో కలసి శ్రీకాంత్ రెడ్డి అందచేశారు. రాయచోటి ఐ సి డి ఎస్ పరిధిలోని సంబేపల్లె మండలంలో 4, చిన్నమండెం మండలంలో 6, రాయచోటి టౌన్ మరియు రూరల్ మండలంలో 7 పోస్టులలో 2 వర్కర్లు, 15 మంది ఆయాలు, లక్కిరెడ్డిపల్లె ఐ సి డి ఎస్ పరిధిలో గాలివీడు మండలంలో 4, రామాపురం మండలంలో 2 పోస్టులలో 3 వర్కర్లు, 3 ఆయా పోస్టులకు శ్రీకాంత్ రెడ్డి చేతులమీదుగా నియామక పత్రాలు అందచేశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూఅంగన్వాడీ కేంద్రాలను ప్రభుత్వం బలోపేతం చేస్తోందన్నారు. నియోజక వర్గంలో ఇంకనూ ఖాళీలుగా ఉన్న అంగన్వాడీ పోస్టులను త్వరలోనే భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నా మన్నారు. నియోజక వర్గంలో 42 కొత్త అంగన్వాడీ కేంద్రాల మంజూరుకు కృషిచేస్తున్నట్లు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘ అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి,జెడ్ పి టి సి మాసన వెంకటరమణ, రాయచోటి, లక్కిరెడ్డిపల్లె సి డి పి ఓ లు శశికళ, వై పద్మావతమ్మ , చిట్లూరు మురళీధర్ రెడ్డి, సూరం వెంకట సుబ్బారెడ్డి,జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చుక్కా అంజనప్ప, కనపర్తి చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పండగ వాతావరణంలో ఇళ్ల పట్టాల పంపిణీ

## ప్రతి ఒక్కరికీ సొంతిల్లు ఉండాలన్నదే జగనన్న ప్రభుత్వ లక్ష్యం: ఎంపీ మిథున్‌రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: శుక్రవారం పీలేరు మండలంలోని ఎంఎం ఫంక్షన్ హాల్ లో నవరత్నాలు - పేదలందరికీ ఇల్లు ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లోక్ సభ ప్యానల్ స్పీకర్,రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీషా పి ఎస్,జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ ఇక్బాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికీ సొంతిల్లు ఉండాలన్నదే జగనన్న ప్రభుత్వ లక్ష్యం అని లోక్ సభ ప్యానల్ స్పీకర్ మరియు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అన్నారు. పీలేరు మండలంలో వందల ఎకరాలు పేదలకు ఇంటి పట్టాల రూపంలో పంపిణీ చేశామన్నారు. పీలేరు మండలంలోనే నవరత్నాలు- పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా 13 వేల మందికి ఇంటి పట్టాలు ఇస్తున్నామన్నా రు. పారదర్శకంగా, అర్హత ప్రామాణికంగా లబ్ధిదారులకు స్థలం చూపించడంతో పాటు లాటరీ వేసి పట్టా ఇస్తున్నామన్నారు. పట్టా తీసుకున్న ప్రతి ఒక్కరూ ఇల్లు నిర్మించు కోవాలని, ఇళ్ల నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే, ఎంపీగా నేను అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఇళ్ల నిర్మాణాలకు కావలసిన అన్ని వసతులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. మేనిఫెస్టోలో ఉన్న అన్ని పథకాలు అమలవుతున్నాయన్నారు. పీలేరు పట్టణంలో అన్ని వసతులతో కూడిన వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, త్వరలో ప్రారంభించు కోవడం జరుగుతుందన్నారు. . ఇంటి పట్టాల పంపిణీకి కృషిచేసిన అధికారులు, ప్రజాప్రతినిధులకు పేరుపేరునా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ...అర్హత ఉన్న ప్రతి పేద వారికి ఇంటి స్థలం మరియు సొంత ఇల్లు ఉండాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యమని అన్నారు. నవరత్నాలు - పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా పీలేరులో 2 వేల మందికి ఇంటి పట్టాలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. పీలేరులో 8 వేల మందికి ఇంటి పట్టాలు ఇచ్చామన్నా రు. గడప గడపలో ఇంటి కోసం వచ్చిన అర్జీలు తదితర వివిధ దశలో 6 వేల ఇంటి పట్టాలు త్వరలో ఇస్తామన్నారు. మొత్తం పీలేరు మండలానికి 13 వేల పట్టాలు పంపిణీ చేస్తున్నామన్నారు. బాడుగలో ఉన్న పేదవాళ్ల కష్టాలను తెలుసుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇంటి పట్టా ఇవ్వడంతో పాటు ఇల్లు కూడా మంజూరు చేసిందన్నారు. దాదాపు 25 స్కీముల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి నేరుగా లబ్ధిదారులు ఖాతాల్లోకి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్థిక సాయం అందజేస్తున్నారు. పేదవాళ్లకు సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందుతున్నాయి అన్నారు.ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్ డిఓ రంగస్వామి, పీలేరు సర్పంచ్ హాబీబ్ బాషా, ప్రజా ప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ ల చైర్మన్ లు, డైరెక్టర్లు, అధికారులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్టి కాలనీకి విద్యుత్ సౌకర్యం

విశాలాంధ్ర-రైల్వేకోడూరు : మండలం అనంతరాజు పేట గ్రామ పంచాయతీ పరిధిలోని తూర్పుపల్లి ఎస్టీ కాలనీకి విద్యుత్ సౌకర్యం లేక అంధకారంలో ఇబ్బందులు పడుతున్నామని స్థానిక ఎస్టీ కాలనీవాసులు నీటి సంఘం అధ్యక్షులు పంజం వేణు గోపాల్ రెడ్డి, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ ఇద్దరి దృష్టికి తీసుకుపోవడంతో వెంటనే వారు స్పందించి విద్యుత్ అధికారుల వద్దకు వెళ్ళి మాట్లాడి శరవేగంగా శుక్రవారం విద్యుత్తు సిబ్బంది స్తంభాలను ఏర్పాటు చేసి లైన్ లాగి విద్యుత్ సౌకర్యం కల్పించారు. ఎస్టీ కాలనీవాసులు వేణుగోపాల్ రెడ్డికి, రత్నమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. గిరిజన నాయకులు పాలెంకోట చంద్రయ్య వార్డు మెంబర్ బుజ్జమ్మ, కాలనీవాసులు పాల్గొన్నారు.

## గ్రామాలలో మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర-చిట్వేలి : చిట్వేల్ మండల చింతల చిలక గ్రామం లో శుక్రవారం నాడు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా మండల హెల్త్ ఆఫీసర్ విజయ్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు పట్ల జాగ్రత్తగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మురుగు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని దీనివల్ల దోమలు ఈగలు వ్యాప్తి చెంది వివిధ రకాల జబ్బులు వ్యాప్తి కి కరకాల ని ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత ను పాటించాలనిసూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది ఏ ఎన్ యమ్ ఎం ల్ హెచ్ పి /సి హెచ్ ఓ ఆశలు పాల్గొన్నారు.

## మానవత ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-చిట్వేలి : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం కే కందులవారిపల్లి జడ్పీ హై స్కూలు హెచ్ఎం వెంకట సత్యనారాయణ చిట్వేలి మానవతా శాఖ ఆధ్వర్యంలో అనాధలకు యాచకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మానవతా చైర్మన్ చౌడవరం సురేంద్ర రెడ్డి అధ్యక్షులు కుంభగిరి మునిరావు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర -సుండుపల్లి : అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండల కేంద్రంలోని విరూపాక్ష చెన్నకేశవ స్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా 300 మంది అయ్యప్ప భక్తులకు సుండుపల్లె పోలీస్ స్టేషన్ తరపున శుక్రవారం ఎస్ఐ రామకృష్ణ పోలీసు సిబ్బంది అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యర్రపురెడ్డి జయమ్మ, ఎంపీడీవో రామచంద్ర, పోలీస్ సిబ్బంది అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హాస్టల్‌ను తనిఖీ చేసిన అధికారులు

విశాలాంధ్ర-చిన్నమండెం : మండల కేంద్రంలోని బాలుర హాస్టలను ఎంపీడీఓ దివ్య, ఎంఈఓ శివానాయకు తనిఖీలు చేశారు. ఈ సందరంబంగా హాస్టల్లో విద్యార్థుల కందుతున్న వసతి సౌకర్యాలపై ఆరా తీశారు. భోజన వసతి గురించి విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులకు అందుతున్న కాస్మోటిక్ చార్జీలు తదితరలపై హాస్టల్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అధికారులు వెంట వార్డెన్, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

## పిట్టావాండ్ల పల్లెలో ఫ్యామిలీ డాక్టర్ సేవలు

విశాలాంధ్ర నిమ్మనపల్లె : మండల పరిధిలోని రెడ్డివారిపల్లె పంచాయతీ, పిట్ట వాండ్లపల్లి గ్రామంలో శుక్రవారం ఫ్యామిలీ డాక్టర్ సేవలు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జులేఖ బేగం అందించారు. 104 వాహనం ద్వారా గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. స్థానికులకు బిపి షుగర్ సాధారణ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ పై స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ విధానంలో అందించే వైద్య చికిత్సలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీజనల్ వ్యాధుల నివారణకై పలు సూచనలు చేశారు. వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు.

## పవన్‌కళ్యాణ్‌కు భద్రత కల్పించాలి: జనసేన

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రథసారథి కొణిదెల పవన్ కళ్యాణ్ కు హాని జరిగితే జనసైనికుల ఆగ్రహ జ్వాలకు బలైపోతారని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర హెచ్చరించారు.పవన్ కళ్యాణ్ కు భద్రత కల్పించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని శుక్రవారం ఉదయం టోల్ గేట్ గాంధీ విగ్రహం వద్ద జనసేన పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన మహా నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి రాబోయే ఎన్నికలలో గెలవలేమని ప్రజాదరణ కలిగిన పవన్ పై దాడి చేయడానికి ప్రణాళిక వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైజాగ్ లో జరిగిన ఘటన అనంతరం జరిగిన పరిణామాల నేపథ్యంలో ఇలా దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతూ పవన్ కళ్యాణ్ ఎక్కడికి వెళ్లినా పోలీసు పహారా కాస్తూ హైదరాబాదులో గుండాలు, వైసీపీ నాయకులు రెక్కీ నిర్వహించడం పవన్ కళ్యాణ్ కు అపాయం తలపెట్టడమేనన్నారు. రాజకీయ కక్షలకు పాల్పడుతున్న ప్రస్తుత ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం నేర్పుతారన్నారు. పవన్ పై దాడి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనసేన పార్టీ నాయకులు దినకర బాబు, రామసుబ్బయ్య, శివకుమార్, అనంతరాయులు, కిషోర్ కుమార్, వీరేంద్ర, సభాపతి, కిషోర్, జీవి పురం వెంకటసుబ్బయ్య, మంగంపేట యువత, వై కోట జనసేన టీం తదితరులు భారీ ఎత్తున పాల్గొని నల్ల బ్యాడ్జీలు ధరించి తీవ్ర నిరసన తెలిపారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో ప్రాంగణమంతా దద్దరిల్లిపోయింది. ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా శాంతియుతంగా మహా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.

## పవన్ కళ్యాణ్ రక్షణ బాధ్యత ప్రభుత్వానిదే

విశాలాంధ్ర - సుండుపల్లె : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రక్షణ బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని కాపు సంక్షేమ సేన మరియు జనసేన నాయకులు మచ్చ లక్ష్మీనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పవన్ కళ్యాణ్ ఇంటి వద్ద రెక్కీ నిర్వహించడం తోపాటు పవన్ కళ్యాణ్ ను హత్య చేసేందుకు కుట్ర పన్నిన వారిపై చర్యలు తీసుకోవాలని జెడ్ ప్లస్ కేటగిరి సెక్యూరిటీని వెంటనే జనసేన అధినేతకు కేటాయించాలని డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ మీద ఏదైనా కుట్రలు పన్నితే సహించేది లేదని విమర్శించారు. పవన్ కళ్యాణ్ కోసం ప్రాణాలు ఇచ్చేందుకు సైతం సిద్ధంగా ఉన్నామని వెంటనే కేంద్ర ప్రభుత్వం సెక్యూరిటీని నియమించాలని అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో పవన్ కళ్యాణ్‌కు పెరుగుతున్న ఆదరణని చూసి ఓర్వలేకని కొంతమంది ఇలాంటి కుట్రలు పొందుతున్నారని తీవ్రంగా విమర్శించారు.

## ప్రతి రైతు ఈక్రాప్ నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-రామాపురం : పంట సాగు చేసిన పతి రైతు ఈ కాఫ్ నమోదు చేసుకోవాలని అన్నమయ్య జిల్లా వ్యవసాయ అధికారిని ఉమామహేశ్వరమ్మ తెలిపారు. మండలం లోని రాచపల్లి సచివాలయం లో శుక్రవారం రైతుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట సాగు చేసిన ప్రతి రైతులు కూడా ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని లేకుంటే ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయము వారికి వర్తించదు అన్నారు. అలాగే ఈ క్రాప్ గురించి రైతులకు వివరించారు. రబి సీజన్లో సంబంధించి పొద్దు తిరుగుడు విత్తనాలు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని అవసరమైన రైతులు కూడా రైతు భరోసా కేంద్రాల్లోనే నిలవ అందుబాటులో ఉన్నట్లు అమే తెలిపారు. సామాజిక తనిఖీల్లో భాగంగా ఈ క్రాప్ నందు నమోదు చేసుకున్న రైతుల జాబితాలను చదివి వినిపించారు. మండలంలోని చిట్లూరు. సరస్వతి పల్లి, కల్పనాయుని చెరువు, గువ్వలచెరువు గోపగుడిపల్లి. సూర్యనారాయణ పురం గ్రామాల్లో కూడా గ్రామసభలు నిర్వహించమన్నారు . ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగమణి, సర్పంచ్ వెంకటరెడ్డి, ఆదినారాయణ రెడ్డి. పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే పెద్దిరెడ్డి

విశాలాంధ్ర - బి.కొత్తకోట : గ్రామాలలో మౌలిక వసతుల కల్పనే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం ఆయన బి.కొత్తకోటలో తాకాటం వారిపల్లి,పాశంవీధి,సింహం వీధి తదితర ప్రాంతాల లో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇందులో భాగంగా ఎమ్మెల్యే సంక్షేమ పథకాలు అమలు గురించి ప్రజలను అడిగి తెలుసు కున్నారు. సంక్షేమ పథకాలు ఇంకా అందని అర్హులు ఉంటే గుర్తించి వారి కూడా బతకాలందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## చంద్రబాబుతో భేటీ అయిన దొమ్మలపాటి రమేష్

విశాలాంధ్ర - మదనపల్లె : విజయవాడలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో అధినేత నారా చంద్రబాబు నాయుడుతో గురువారం జరిగిన రివ్యూ మీటింగుకు మదనపల్లి మాజీ శాసనసభ్యులు మరియు నియోజకవర్గ ఇన్ ఛార్జ్ దొమ్మలపాటి రమేష్ హాజరయ్యారు. ఇందులో భాగంగా మదనపల్లి నియోజకవర్గ ప్రస్తుత పరిణామాలు,ఇతర అంశాలపై ఇరువురు నాయకులు చర్చించారు.నియోజకవర్గంలో బాదుడే,బాదుడు ఇతర పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేయడం జరిగిందని దొమ్మలపాటి రమేష్ అధినేత చంద్రబాబుకు వివరించారు. దొమ్మలపాటి పనితీరును ప్రశంసించిన నారా చంద్రబాబు నాయుడు భవిష్యత్తులో మరింత కష్టపడి పని చేసి,నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తలను కలుపుకొని పోవాలని,తద్వారా పార్టీని మరింత ముందుకు తీసుకువెళ్లాలని సూచించినట్లు తెలిపారు.

## నష్టపోయిన వంగ రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-గాలివీడు : నష్టపోయిన వంగ రైతులను ఆదుకోవాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ అన్నమయ్య జిల్లా నాయకులు మావులూరి విశ్వనాథ్ డిమాండ్ చేశారు. శుక్రవారం గాలివీడు మండల ఎగువ గొట్టివీడు గ్రామం లో రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో రైతు కూలీల సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావిళ్ళ రఘునాథ్ అనే రైతు మూడు ఎకరాల వంకాయ పంట పెట్టాడని గిట్టుబాటు ధర లేక పోవడం వల్ల కనీసం పెట్టిన పంటకు పెట్టుబడి కూడా రాలేదని ఆ రైతు వాపోయా రన్నారు. వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు పూసపాటి రమణ,గావివీడు రైతు కూలీ సంఘం మండల కార్యదర్శి యం.రఘు,రైతు కూలీలు పాల్గొన్నారు.

## ఇంటింటా వైద్యంలో పాల్గొన్న సర్పంచ్

విశాలాంధ్ర - రామాపురం : మండల కేంద్రంలోని నల్లగుట్టపల్లి గ్రామంలో శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ అయోధ్య పురం నాగభూషణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఇంటి దగ్గ వైద్య కార్యక్రమం పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదవారు వైద్యం కోసం పట్టణాలకు వెళ్లకుండా మీ ఇంటి దగ్గరకే వైద్య అధికారులు వచ్చి చికిత్స చేయడం ఎంతో అభినందిని ఆన్నారు . ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వేగంగా అంగనవాడి కేంద్ర భవన పనులు

విశాలాంధ్ర -వీరబల్లి : మండలంలోని గుర్రప్ప గారి పల్లె పంచాయతీ కొత్త వడ్డేపల్లిలో ఉండే ప్రభుత్వ స్థలంలో నూతనంగా నిర్మిస్తున్న అంగన్వాడి భవన నిర్మాణం 13 లక్షల రూపాయలకు పైగా నిధులు మంజూరు కావడం జరిగింది అన్నారు పనులు ముమ్మరంగా సాగుతున్నాయని కానీ ఈ అంగన్వాడి కేంద్రానికి సంబంధించిన 50 సెంట్లు స్థలంలో నిర్మిస్తుండగా గ్రామస్తులు కొందరు భావన నిర్మాణం ప్రక్కన పలువురు భూ అక్రమంగా చేసి బిల్డింగులు కూడా కడుతున్నారన్నారు. ఈ విషయం సంబంధిత అధికారుల దృష్టి కూడా వెళ్లిందని కానీ అంగన్వాడీ బిల్డింగ్ ఎదుట ఉండే రూము తొలగిస్తే అంగన్వాడి కేంద్రానికి పిల్లలకు ఆడుకోవడానికి బాగుంటుందన్నారు. ఈ అంగన్వాడి కేంద్ర ఏరియాలో కూడా గతంలో రెవెన్యూ వారు ప్రభుత్వ భూమిగా కేటాయించి బోర్డు కూడా నాటడం జరిగింది అన్నారు. కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అంగన్వాడీ కేంద్రానికి స్థలం ఉండేటట్లు చూడాలని గ్రామస్తులు తెలిపారు.

## నాడు - నేడు కింద అంగన్వాడీ భవనాలు మంజూరు

విశాలాంధ్ర - రామసముద్రం : నాడు - నేడు కార్యక్రమంలో భాగంగా మండలంలోని మూడు అంగన్వాడిలకు నూతన భవనాలు మంజూరైనట్లు ఎంఈఓ హేమలత తెలిపారు.మండలంలోని ఆర్.నడింపల్లె పంచాయతీ జంగాలపల్లి గ్రామంలో ఒకటి,కాపల్లిలో ఒకటి,దాసర్ల పల్లె ఒకటి చొప్పున మంజూరయ్యాయని తెలిపారు.ఒక్కొక్క భవనానికి రూ.15 లక్షల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేయనున్నట్లు చెప్పారు.జంగాలపల్లి ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్ర బాబు మాట్లాడుతూ జంగాలపల్లిలో అంగన్వాడీ లేకపోవడంతో తాను చొరవ తీసుకొని సమస్యను ఎంఈఓ ద్వారా ప్రభుత్వానికి నివేదించడంతో అంగన్వాడీ మంజూరయిందని చెప్పారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఐవిసెట్ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : లక్కిరెడ్డిపల్లి లోని కమ్యూనిటీ ఆసుపత్రికి రాయచోటి లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఐ వి సెట్లు శుక్రవారం ఆసుపత్రి సూపర్డెంట్ నీలోఫర్ బేగం కు సి ఐ వరప్రసాద్ చేతుల మీదుగా ఐ వి సెట్లు అందజేశారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ఐ వి సెట్లు దాతలు ముందుకు వచ్చి ఐ వి సెట్లు ను దాతా రామలింగారెడ్డి లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి 300 ఐ వి సెట్లు అందించారన్నారు. దూర ప్రాంతాలలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని ప్రభుత్వ ఆసుపత్రిలో ఐవి సెట్లు కొరత ఉండడం గుర్తించి లైన్స్ క్లబ్ వారు మంచి కార్యక్రమం చేపట్టారని ఆయన అన్నారు. ఈ ఐ వి సెట్లు ఉంటే రక్త పరీక్షలు పరీక్షించుకోవచ్చు అని పేదలకు ఉచితంగా ఐ వికెట్లు అందుబాటులో తేడా చాలా గొప్ప విషయం అన్నారు చాలామంది ఐ వి సెట్లు లేక ఇబ్బందులు పడుతున్నారని దాతలు గుర్తించి పేదల కోసము ఐ వి సెట్లు అందిస్తున్నారని వారన్నారు. సీఐ వరప్రసాద్ మాట్లాడుతూ దాతలు పేదల కోసం ఆరోగ్యం కోసం ఐ వి చెట్లు అందించడం గర్వించదగ్గ విషయం అన్నారు ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు హరిష్ చంద్ర లయన్ ప్రతాపరెడ్డి లయన్ డాక్టర్ కీర్తి రెడ్డి డాక్టర్ సులోచన శ్రీనివాస్ రెడ్డి సుభాషిని ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## టమాటా మండి యజమాని ఇంట్లో చోరీ

విశాలాంధ్ర మదనపల్లి రూరల్: రెండు లక్షల విలువ చేసే సామాగ్రి చోరి జరిగిన సంఘటన చోటుచేసుకుంది పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి రెడ్డి స్ కాలనీలో టమాటా మార్కెట్ యజమాని వెంకట శేషారెడ్డి ఇంటిలో రెండు లక్షల విలువ చేసే బంగారం సామాగ్రి చోరిఅయినట్లు పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలానికి ఎస్ఐ హరి హర ప్రసాద్ క్లూస్ టీం తో వెళ్లి తనిఖీ చేసి ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా రు.

## పంట నమోదుపై గ్రామ సభ

విశాలాంధ్ర- నందలూరు :: మండలంలోని కుమ్మరపల్లె ఖరీఫ్ 2022 సీజన్ గాను పంట సాగు చేసిన రైతులకు పంట నమోదు చేయడం జరిగినది. ఆ రైతుల వివరాలను రైతులందరికీ తెలిసే విధంగా గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో రాజంపేట సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ పంట నమోదు కార్యక్రమం ప్రాముఖ్యత గురించి తెలిజేశారు. అలాగే రైతు భరోసా కేంద్రం తరుపున అదించు సేవలైన నాణ్యతమైన ఎరువులు అందించడం గురించి తెలియజేసి వాటిని సద్వినియోగ పరుచుకోవాలి తెలిపారు. తదుపరి మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పంట నమోదులో ఎవరైనా రైతుల జాబితా లేనియడల ఆ రైతు గ్రీవెన్సు ద్వారా నమోదు చేసుకోగలరని తెలియజేసారు. ఈ గ్రామ సభ లో రాజంపేట ఏడిఏ రమేష్ బాబు, నందలూరు ఎంఈవో, మల్లికార్జున, వీఆర్వో చంద్రశేఖర్ రాజు, రైతు భరోసా వివిఏలు మరియు రైతులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌కు జెడ్ కేటగిరి భద్రత కల్పించాలి

విశాలాంధ్ర- పీలేరు: జనసేన అధ్యక్షుడుపవన్ కళ్యాణ్ కు జెడ్ కేటగిరి కల్పించాలని ఆపార్టీజిల్లా కార్యదర్శి కలప రవిఅన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతుతెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోరుకునే జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వారియొక్క రక్షణ ప్రభుత్వం తప్పక కల్పించాలని అలాగే జడ్ ప్లస్ భత్రతని కేంద్ర ప్రభుత్వ రక్షణ కల్పించాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీలేరు మండల అధ్యక్షుడు మోహన్, కేవీ పల్లి మండల అధ్యక్షుడు మహేష్, ప్రధాన కార్యదర్శి పవన్, కార్యదర్శి ధనంజయలు పాల్గొన్నారు.

## వీరభద్రాలయంలో ఘనంగా రాహుకాల పూజలు

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: రాయచోటి పట్టణంలో వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్రాలయంలో శుక్రవారం రాహు కాల పూజలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మెన్ శ్రీమతి పోలంరెడ్డి విజయ గారు ,ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీ డి.వి రమణారెడ్డి ల ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు శంకరయ్య స్వాముల వేద మంత్రోచ్చారణల మధ్య భద్రకాళి అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి రాహుకాల పూజలు నిర్వహించారు.అనంతరం రాయచోటి పట్టణంతో పాటు చుట్టు పక్కల ప్రాంతాలకు చెందిన మహిళా భక్తులు,కన్నడ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భద్రకాళి అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించి,నైవేద్యాలు సమర్పించి,భక్తిశ్రద్ధలతో రాహుకాల పూజలను చేపట్టారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాహుకాల పూజల విశిష్టత గురించి భక్తులకు తెలియజేసి తీర్థ ప్రసాదాలు అందజేశారని తెలియజేసినారు.

## మీట్స్ లో కన్వెన్షనల్ బైక్ రోటో ఫిట్టింగ్

విశాలాంధ్ర -మదనపల్లి: అంగళ్ళు లోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మూడు రోజుల పాటు " కన్వెన్షనల్ బైక్ రెట్రోఫిట్టింగ్ ఇంతో %జుఎ% " పై స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అఫ్జర్ అహ్మద్, డైరెక్టర్, స్కిల్ షార్క్ %జుఎబువఎష్ట్ర్రాజ్ ాణ%, హైదరాబాద్ పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ మిలియన్ల కొద్దీ %×జజు% (ఇంటర్నల్ కంబస్టన్ ఇంజన్) వాహనాలు ఆన్-రోడ్‌తో, భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ద్విచక్ర మరియు త్రీ-వీలర్ మార్కెట్‌ను కలిగి ఉన్నదని, గత కొన్ని సంవత్సరాలుగా, ఎలక్ట్రిక్ వాహనాలు ముఖ్యంగా భారతీయ మార్కెట్లో 2-వీలర్ మరియు 3-వీలర్ విభాగాలలో ప్రజాదరణ పొందాయి అని అన్నారు. ప్రతి ఒక్కరికీ ఇ-మొబిలిటీని అందుబాటులోకి తీసుకురావడానికి, అవసరమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి 2 మరియు 3-వీలర్లను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చడానికి భారత ప్రభుత్వం రెట్రోఫిట్టింగ్ విధానాన్ని రూపొందించాలి అని అన్నారు. వాహనాల విద్యుదీకరణ కోసం, సోలార్ ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి పునరుత్పాదక శక్తిని ఎంచుకోవచ్చు అన్నారు. చిన్న-స్థాయి కంపెనీలు కూడా భారతదేశంలో %జుఎ% సెగ్మెంట్ వృద్ధికి దోహదపడుతున్నాయి అన్నారు. 2021 నుంచి ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు చాలా వరకు పెరిగాయి. ప్రస్తుతం, ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమ స్థాపన దశలో ఉంది మరియు 2025 తర్వాత మొత్తం ఎలక్ట్రిక్ వాహనాల నే అందుబాటులో ఉండేలా చూడడమే ప్రధాన లక్ష్యం అన్నారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అందరూ ఈ టెక్నాలజీ ని నేర్చుకోడం ద్వారా భవిష్యత్ లో ఉద్యోగ అవకాశాలు మెరుగుగా లభిస్తాయని, అంతే కాకుండా సొంత వ్యాపార పరిశ్రమల ఏర్పాటు కూడా చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమల్ బాషా, చీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ ఈశ్వర్, విభాగాధిపతి డాక్టర్ పవన్ కుమార్ పాల్గొన్నారు.

## టిడిపి ముస్లిం మైనారిటీ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎస్.ఎం.రఫీ

### - చంద్రబాబు సమక్షంలో ప్రమాణం

విశాలాంధ్ర - మదనపల్లె : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ నాయకత్వం తరుపున ముస్లిం మైనారిటీల పక్షాన నిలబడి వారి సంక్షేమం,పరిరక్షణ కోసం పోరాడి అండగా నిలిచేందుకు గాను ముస్లిం మైనారిటీ రాష్ట్ర కమిటీలో ప్రధాన కార్యదర్శిగా ఎస్.ఎం.రఫీని నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిడిపి అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీచేశారు. రాష్ట్ర ముస్లిం మైనారిటీ విభాగానికి నాయకత్వంపై,మీ శక్తి సామర్థ్యాలపై ఉన్న అపారమైన విశ్వాసంతో ఈ పదవి అప్పగిస్తున్నామని నియామక పత్రం అందజేస్తున్న ఆయన పేర్కొన్నారు. దీనిపై ఎస్.ఎం.రఫీ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీల పురోగతి కోసం ఉద్యమిస్తామన్నారు.తనపై నమ్మకంతో ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామన్నారు. ఈ అవకాశం కల్పించిన పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు,టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడుకు పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు వ్యవసాయ శాఖ అగ్రి ల్యాబ్ ప్రారంభం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గం శనివారం కొలువు తీరనుంది. మార్కెట్ కమిటీ చైర్మన్ గా వండాడి వెంకటేశ్వర్లు, ఖయ్యూం ఖాన్ తబ్రేజ్ ఖాన్ తోపాటు 15 మంది సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేయనున్నారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, జెడ్పీ చైర్మన్ అమర్నాథరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డిలు హాజరు కానున్నారు. రాయచోటి పట్టణంలోని సాయి శుభా కళ్యాణ మండపంలో ప్రమాణస్వీకారం చేసేందుకు అన్నీ ఏర్పాట్లను పూర్తి చేశారు. అలాగే మార్కెట్ యార్డ్ ఆవరణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అగ్రి ల్యాబ్ ను కూడా మంత్రి చేతుల మీదుగా ప్రారంభించినట్లు వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీలత తెలిపారు. ఈ ల్యాబ్ ద్వారా రైతులు భూసార పరీక్షలతో పాటు విత్తనాల సాంద్రతను తెలుసుకొనే వీలు కలుగుతుందన్నారు.

## మైనింగ్ పేరుతో రైతుల కడుపు కొట్టొద్దు

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు విశ్వనాథ్ నాయక్

విశాలాంధ్ర - సుండుపల్లె : మైనింగ్ పేరుతో వందల మంది రైతుల కడుపు కొట్టకండి అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు విశ్వనాథ నాయక్ మాజీ ఎంపీటీసీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రనాయక్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అడ్డగోలుగా అన్యాయంగా రైతులు మోసం చేసి ఏకపక్షంగా గ్రామసభ నిర్వహించినట్లు ఆ మైనింగ్ లీజుకి ఇచ్చిన ప్రదేశంలో ఎక్కడే గాని వ్యవసాయానికి సంబంధించిన భూమి లేనట్లు చెట్లు బావులు లేనట్లు వక్రీకరించి గతంలో పని చేసి పోయిన సుబ్రహ్మణ్యం రెడ్డి ఒక వ్యక్తి ప్రయోజనాల కోసం వందల మంది రైతుల నోట్లో విషం వేస్తారా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సుండుపల్లి మండల కేంద్రంలో మడి తాడు గ్రామపంచాయతీ లోని వానరాచ పల్లి బిడికికి చెందిన రైతులతో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. స్థానిక రైతులకు, ప్రజాప్రతినిధులకు, గ్రామస్తులకు తెలియకుండానే మైనింగ్ అనుమతులు ఎలా వచ్చాయని వారు ప్రశ్నించారు. మైనింగ్ చేసేందుకు అక్రమ నిర్మాణాలు చేస్తూ ఉంటే అడ్డుకునేందుకు వెళ్లిన రైతులను సైతం భయభ్రాంతులను చేసే పరిస్థితి ఉందని వారు తెలియపరిచారు. అక్కడ మైనింగ్ జరిగితే రైతులు చుట్టుపక్కల గ్రామస్తులకు తీవ్ర నష్టం జరిగే ప్రమాదం పొంచి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో స.హ చట్టంబోర్డు ఎక్కడ?.



విశాలాంధ్ర-కెవి.పల్లి: కెవి.పల్లికేంద్రంలో ఉన్నతహసీల్దార్ కార్యాలయం లోస.హ చటం బోర్డు ఎక్కడ?.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్రంలో జిల్లాల ఏర్పాటును ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి విజయవంతంగా పూర్తి చేశారు. అయిన కెవి. పల్లి మండలం చిత్తూరు జిల్లా,అన్నమయ్య జిల్లా,అసలు ఇక్కడ స.హ చట్ట%శీ% బోర్డుఉందా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఈకార్యాలయంలో ప్రభుత్వం చేపట్టే వివిధ సంక్షేమ పథకాలు అనర్హులు కు కేటాయింపు జరిగిన,భూముల విషయం లో స.హ చటం బోర్డుద్వారా ఫిర్యాదు చేయాలన్న,ఆర్ టి ఐ ద్వారా తెలుసుకోవాలన్నా స.హ చట్టం బోర్డులేకపోవడం ప్రజలు,తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే వారు ముక్కున వేలు వేసుకుంటున్నారు. కనీసం సహ చట్టానికి ఇవ్వాల్సిన కనీస గౌరవం కూడా ఇవ్వకుండా సమాచారం తెలిపేటటువంటి అధికారుల పేర్లు గాని ఫోన్ నెంబర్స్ గాని లేక పోవడం శోచనీయం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అహర్నిశలు ప్రజలకు పారదర్శక పాలనను అందిస్తున్న క్రమంలో కెవి.పల్లి తహసీల్దార్ కార్యాలయంలో స.హ చట్టం బోర్డు ఎక్కడ?.అనే ప్రశ్నర్థకం లా తయారు అయింది.ముఖ్యమంత్రి ఆశయాలకు నీరుగారుస్తున్నారని అనడానికి సమాచారం లోపంతో నిరీక్షిస్తున్న సహ చట్టం బోర్డును రూపురేఖులు లేకుండా చేయడం ఇందుకు సాక్ష్యం. ఇకనైనా సంబంధిత ఉన్నతాధికారులు తగిన చర్యలు చేపట్టి సమాచార హక్కు చట్టాన్ని గౌరవించి సహ చట్టం బోర్డులో పూర్తిస్థాయి సమాచారాన్ని పొందుపరుస్తారో లేక వచ్చామా.. వెళ్ళామా.. మన జీతం మనకు వచ్చిందా అంటూ వదిలేస్తారో వేచి చూడాల్సిందే.

## రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చరిత్రలో నిలిచిపోతుంది

### - ఏపీసీసీ ఉపాధ్యక్షులు షాజహాన్ బాషా



విశాలాంధ్ర - మదనపల్లె : కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత,భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర కన్యాకుమారిలో ప్రారంభించి కేరళ,తమిళనాడు,కర్ణాటక,ఆంధ్ర ప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల మీదుగా కాశ్మీర్ వరకు పాదయాత్ర చేయనున్న రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకి సంఘీభావంగా ఏపీసీసీ ఉపాధ్యక్షులు,మదనపల్లి మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా సొంత నిధులతో బస్సును ఏర్పాటుచేసి శుక్రవారం స్థానిక బెంగళూరు బస్టాండ్ ఇందిరా సర్కిల్ లో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ ఐక్యతను చాటుతూ కుల మతాలకు అతీతంగా భారత్ జూడో యాత్రను ప్రారంభించిన రాహుల్ గాంధీకి మద్దతుగా సంఘీభావంగా జోడోయాత్రలో కాశ్మీర్ వరకు ప్రయాణం చేయడానికి తన సొంత నిధులతో బస్సును ప్రారంభించడం జరిగిందన్నారు. నరేంద్ర మోడీ పాలనలో తీవ్రంగా నష్టపోతున్న పేద,మధ్యతరగతి,రైతు కుటుంబాలను ఆదుకునేందుకు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి కో-ఆర్డినేటర్ షంషీర్,ఓబిసి సెల్ స్టేట్ కో-ఆర్డినేటర్ వేమయ్య,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంతియాజ్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రెడ్డి సాహెబ్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాజేష్,పట్టణ మహిళా అధ్యక్షురాలు రెడ్డిబూ రఘుపతి,ఖాజా పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయచోటి మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గం ఏర్పాటు

### - చైర్మన్ గా వండాడి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ గా ఖయ్యూం ఖాన్ తవేజుల్ల ఖాన్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. చైర్మన్ గా పట్టణానికి చెందిన వైసీపీ నేత, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు వండాడి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ గా ఖయ్యూం ఖాన్ తవేజుల్ల ఖాన్ లను ప్రభుత్వం నియమించింది. వీరితోపాటు మరో 13 మందిని కమిటీ సభ్యులుగా నియామకం చేస్తూ ఉత్తర్వులను వెలువరించింది. ఈవనెల 5వ తేదీన రాయచోటి పట్టణంలోని సాయి శుభా కళ్యాణ మండపంలో ప్రమాణస్వీకారం చేయనున్నారు. ౧తుల సంక్షేమం,,, పార్టీ అభివృద్ధి కృషి చేస్తాం: మాపై నమ్మకం ఉంచి మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ గా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ జకియా ఖానంతో పాటు అన్నమయ్య జిల్లాలోని శాసనసభ్యులకు, రాయచోటి నియోజకవర్గ నాయకులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ముస్లిం మైనార్టీలకు సముచిత స్థానం కల్పించిన ఘనత చంద్రబాబుదే

### - రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్

విశాలాంధ్ర - బి.కొత్తకోట : టిడిపి మైనారిటీ విభాగం ప్రమాణ స్వీకారోత్సవం టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో గురువారం విజయవాడలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో అట్టహాసంగా జరిగింది.రాష్ట్ర టిడిపి అధినాయకత్వం ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట పట్టణానికి చెందిన రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.ఎం. పర్వీన్ తాజ్ హాజరయ్యారు. ఈ మేరకు చంద్రబాబు నాయుడుతో కలిసి ఆమె మైనార్టీ నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేసిందని,వారికి విరివిగా పదవులు ఇచ్చిన ఘనత చంద్రబాబుకి దక్కుతుందని కొనియాడారు.ముస్లిం మైనార్టీ నూతన కార్యవర్గం రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి వచ్చే శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ విజయానికి దోహదపడాలని పిలుపు నిచ్చారు.అదేవిధంగా ముస్లిం మైనార్టీ విభాగం నూతన కార్యవర్గానికి ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన సీఎం :శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: విద్యారంగంలో ముఖ్యమంత్రి జగన్ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణంలోని బేతల్ కాలనీ యందున్న మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు.వాటర్ ప్లాంట్,వంటసాల, భోజనం తయారీలును పరిశీలించారు.తరగతి గదులకు వెళ్ళి విద్యార్థులతో విద్యాబోధనలుపై చర్చించారు.ఏ మీడియంలో చదవడం ఇష్టమని విద్యార్థులును శ్రీకాంత్ రెడ్డి అడగడంతో ఇంగ్లీష్ మీడియమని విద్యార్థులు ముక్తకంఠంతో చెప్పారు.క్రమశిక్షణ, పట్టుదలలతో చదివి ఉన్నత స్థానాలుకు ఎదగాలని ఆయన విద్యార్థులుకు సూచించారు. వచ్చే శుక్రవారం మళ్లీ తాను పాఠశాల కు వచ్చి రాయచోటి పై వ్యాస రచన పోటీలు పెడతానని, అందుకు అందరూ సిద్ధం కావాలని ఆయన విద్యార్థులుకు సూచించారు. పాఠశాలకు

వచ్చిన అవార్డులను పరిశీలించి ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులును శ్రీకాంత్ రెడ్డి అభినందించారు

## మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటుకు సహకరించండి

విశాలాంధ్ర- మదనపల్లి:మదనపల్లె పట్టణంలో మహాత్మ జ్యోతి రావు పూలే విగ్రహం ఏర్పాటుకు పాలకులు సహకరించక పోవడం దురదృష్టకరమని బిసి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు బోడెం రాజశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ప్రజాప్రతినిధుల తీరుపై విమర్శలు గుప్పించారు. ఎంపి పి.వి. మిధున్ రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్ బాషా లకు పూలే విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని పలుమార్లు వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. బిసిలకు ఎస్సీ ఎస్టీ తరహాలోనే భద్రతా చట్టం కల్పించాలని కోరారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్కిల్‌హబ్స్ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-పీలేరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోస్కిల్ హబ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంనుపెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి పార్లమెంట్ సభ్యులురాజంపేట,చింతల రామ చంద్రారెడ్డి పీలేరు శాసనసభ్యులు వారి చేతుల మీదుగా ప్రారంభించబడినది. ఈ సందర్భంగా,వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి,వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకొని రాష్ట్రం మొత్తం 175 నియోజకవర్గాల్లో స్కిల్ హబ్స్ ఏర్పాట్లు భాగంగా మొదటి విడతలో 66 స్కిల్ హుబ్స్ ని రాష్ట్ర మొత్తం ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా మన పీలేరు నియోజకవర్గ%శీ% నందు స్కిల్ హబ్స్ ని నియోజకవర్గంలో ఈరోజు ప్రారంభోత్సవం చేయడం శుభపరిణామం, పీలేరు నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క నిరుద్యోగ యువతీ, యువకుల కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జూనియర్ సాఫ్ట్ వేర్ డెవలపర్ కోర్సునుఏర్పాటు చేయడం జరిగింది. కోర్సును ఏర్పాటు చేసి మూడు నెలల పాటు శిక్షణ ఇచ్చి వారిని లోకల్ ఇండస్ట్రీస్ మరియు బయట ఇండస్ట్రీస్ లో ఇతర రాష్ట్రాల్లో ప్లేస్మెంట్ ఇవ్వడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. చదువుకున్నటువంటి యువత ఇంటర్మీడియట్ నుంచి ఆపై చదివినటువంటి వారు ఈ కోర్సుల్లో బాగా నైపుణ్యాన్ని సంపాదించి,మెలకువలు నేర్చుకొని రాణించాలని, యువతీ, యువకులు తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకొని తమ కుటుంబాలకి ఆసరాగా నిలవాలని తెలియజేశారు. అనంతరం వారు

మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గౌరవ ముఖ్యమంత్రి వారు ఈ స్కిల్ హాబ్స్ని ఏర్పాటు చేయటం శుభపరిణామం అని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి ఇలాంటి అవకాశాల్ని సద్వినియోగం చేసుకొని యువత నైపుణ్యాన్ని పెంచుకొని ఉపాధి అవకాశాల్లో నెల తొక్కుకొని ఆర్థికంగా, సాంఘికంగా ,సృజనాత్మకశక్తి పెంచుకొని, తల్లిదండ్రులకి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాలల రీజినల్ జాయింట్ డైరెక్టర్ నాగ లింగారెడ్డి, ఆంధ్రప్రదేశ్ మినరల్స్ డైరెక్టర్ హరీష్ రెడ్డి,ఎంపీపీ కె. సతీష్ కుమార్ రెడ్డి, జడ్పీటీసీ రత్న కుమార్ రెడ్డి, పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా,పీలేరు మార్కెట్ యార్డ్ చేర్మెన్ గిరిధర్ రెడ్డి,ఎన్ వి చలపతి,హరిత వెంకటరమణ(పెద్దోడు ),సుంకర చక్రధర్ (చక్రి ), పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి,గ్యారంపల్లి సతీష్ రెడ్డి వార్డు సభ్యులు అబిద్, షాకీర్, షబ్బీర్,వ ఖసీర్,కళాశాల సిబ్బంది,పీలేరు ప్రజా ప్రతినిధులు, మరియు పాల్గొన్నారు.

## జగనన్న పక్కా గృహాలను వేగవంతం చేయండి

### డీఆర్ డిఏ పీడీ సత్యనారాయణ

విశాలాంధ్ర- రామాపురం : జగనన్న పక్క గృహాలను వేగవంతం చేయాలని అన్నమయ్య జిల్లా డిఆర్‌డిఏ పిడి సత్యనారాయణ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం మూడు మండలాలకు సంబంధించిన వెలుగు సిబ్బందికి జగనన్న పక్కా గృహాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలివీడు. లక్కిరెడ్డిపల్లి. రామాపురం. మండలాలకు సంబంధించిన మొత్తం 2077 పక్కా గృహాలు గాను. 688 పక్కా గృహాలు పూర్తి అయ్యా యని మిగిలిన గృహాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. లక్కిరెడ్డిపల్లి మండలంలో జగనన్న పక్క గృహాలు 978 గాను 234 గాలివీడు మండలంలో950 గాను 218. రామాపురం మండలంలో 12 49 గాను236. పక్కా గృహాలు పూర్తికాగా మిగిలినవి వివిధ దశలో ఉన్నాయన్నారు. అలాగే జగనన్న చేదోడు క్రింద రామాపురం మండలంలో 350 మందికి గాలివీడు మండలంలో 321 లక్కిరెడ్డిపల్లి మండలంలో 418 మందికి గాను ఒక్కొక్కరికి 30 వేల రూపాయలు చొప్పున10 89 మందికి జగనన్న చేదోడు క్రింద బ్యాంకు లో రుణాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ బి డీ పీఎం వేణుమాధవ్. మూడు మండలాల ఎలుగు ఏపీఎం లు రెడ్డమ్మ. నిరంజన్. రెడ్డయ్య సీసీలు పాల్గొన్నారు.

## నాడు నేడు నిర్మాణ పనులను పూర్తి చేయాలి

విశాలాంధ్ర-కే.విపల్లి: నాడు నేడు రెండవ విడత పథకం అమలవుతున్న పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, పాఠశాల ఖాతాలో జమ ఐన రివాల్వింగ్ నిధులను అవసరమైన ఇసుక, ఐరన్,ఇటుకలు వెంటనే కొనుగోలు చేసేసి వాటి తాలూకా బిల్లులను వెంటనే యాప్ లో అప్లోడ్ చేసి సోమ వారం లోగా 80 శాతం మేర ఖర్చు ప్రతి పాఠశాలలో జరిగేలా చూడాలని మండల విద్యా శాఖాధికారి పి రెడ్డి భాషా నాడు నేడు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ను ఆదేశించారు.స్థానిక మండల విద్యా కేంద్రం లో మండలం లోని నాడు నేడు అమలవుతున్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కు సమావేశం నిర్వహించారు.అలాగే మండల విద్యా శాఖాధికారి పి రెడ్డి భాషా మాట్లాడుతూ నాడు నేడు పథకం లో ప్రధానోపాధ్యాయులు అందరూ తప్పకుండా ఏ రోజుకు ఆ రోజు రిజిస్టర్ లను పూర్తి చేసుకోవాలని అలసత్వం వహించరాదని ఖచ్చితంగా పనుల నాణ్యత ఎంత ముఖ్యమో రిజిష్టర్ ల నిర్వహణ కూడా అంతే ముఖ్యం అని తెలిపారు.సమావేశానికి హాజరైన ఏ.పి.ఎ.బి. మంజుల మాట్లాడుతూ జిల్లా కలెక్టరు ఆదేశించిన ప్రకారం మన మండలాన్ని మన జిల్లాలోనే ప్రథమ స్థానంలో వుండేలా చూద్దామని కోరారు.అనంతరం హాజరైన ప్రధానోపాధ్యాయులు కు రిజిష్టర్ లను ఏ విధంగా రాయాలన్నది రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించిన ఉపాధ్యాయుడు ఎం. ఉదయ్ కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారి పి రెడ్డి భాషా,ఏ పి ఎం బి.వి మంజుల,నోడల్ హెడ్మాస్టర్ వై.వి రమణ, ప్రధానోపాధ్యాయులు ఎం.ఉదయ కిరణ్,నోడల్ పర్సన్ బి.రాజు మండలం లోని అన్ని నాడు నేడు పథకం అమలవుతున్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సి.ఆర్.పి లు, మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కన్వెన్షనల్ బైక్ రెట్రోఫిట్టింగ్ ఇంతో ఈవిపై మిట్స్ లో స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం

విశాలాంధ్ర - కురబలకోట : మదనపల్లె సమీపంలోని అంగళ్లులోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మూడురోజులపాటు కన్వెన్షనల్ బైక్ రెట్రోఫిట్టింగ్ ఇంతో ఈవిపై స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అఫ్జర్ అహ్మద్,డైరెక్టర్,స్కిల్ షార్క్ ఎడు టెక్ ప్రైవేట్ లిమిటెడ్,హైదరాబాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిలియన్ల కొద్దీ ఐసీఈ (ఇంటర్నల్ కంబస్షన్ ఇంజన్) వాహనాలు ఆన్-రోడ్‌తో, భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ద్విచక్ర మరియు త్రీ-వీలర్ మార్కెట్‌ను కలిగి ఉన్నదని,గత కొన్ని సంవత్సరాలుగా ఎలక్ట్రిక్ వాహనాలు ముఖ్యంగా భారతీయ మార్కెట్ లో టు-వీలర్ మరియు త్రీ-వీలర్ విభాగాలలో ప్రజాదరణ పొందాయన్నారు.ప్రతి ఒక్కరికీ ఇ-మొబిలిటీని అందుబాటులోకి తీసుకురావడానికి,అవసరమైన నిబంధనలు మరియు షరతులకులోబడి 2 మరియు 3-వీలర్లను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చడానికి భారత ప్రభుత్వం రెట్రోఫిట్టింగ్ విధానాన్ని రూపొందించాలన్నారు.ఎలక్ట్రిక్ వాహనాలు పెరగడానికి మూడు ప్రధాన కారణాలున్నాయి.సాంకేతికంగా,ఇంజిన్ సామర్థ్యం దాదాపు 35% మరియు ఎలక్ట్రిక్ మోటార్ సామర్థ్యం 90 నుండి 92% వరకు ఉంటుంది.ఎలక్ట్రిక్ వాహనాల్లో,ఇంజిన్ స్థానంలో మోటార్లు మరియు సంప్రదాయ మోటార్లు మాగ్నెట్ మోటార్లు ద్వారా భర్తీ చేయబడతాయన్నారు.వాహనాల విద్యుదీకరణ కోసం,సోలార్ ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి పునరుత్పాదక శక్తిని ఎంచుకోవచ్చునన్నారు. చిన్న-

స్థాయి కంపెనీలు కూడా భారతదేశంలో ఈవి సెగ్మెంట్ వృద్ధికి దోహదపడుతున్నాయన్నారు. 2021 నుంచి ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు చాలా వరకు పెరిగాయి.ప్రస్తుతం,ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమ స్థాపన దశలో ఉందని మరియు 2025 తర్వాత మొత్తం ఎలక్ట్రిక్ వాహనాలనే అందుబాటులో ఉండేలా చూడడమే ప్రధాన లక్ష్యమన్నారు.విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అందరూ ఈ టెక్నాలజీని నేర్చుకోడం ద్వారా భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు మెరుగుగా లభిస్తాయని,అంతే కాకుండా సొంత వ్యాపార పరిశ్రమల ఏర్పాటు కూడా చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమాల్ బాషా,చీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ ఈశ్వర్,విభాగాధిపతి డాక్టర్ పవన్ కుమార్ పాల్గొన్నారు.

# ములకలచెరువులో భారీ చోరీ

### - రూ.6 లక్షలు విలువైన రివైండింగ్ వైరు చోరీ - దర్యాప్తు చేస్తున్న పోలీసులు

విశాలాంధ్ర - బి.కొత్తకోట : తంబళ్లపల్లె నియోజకవర్గం, ములకల చెరువు మండల కేంద్రంలోని ఓ ఎలక్ట్రికల్ షాపులో బోర్ మోటార్ల రివైండింగ్ వైర్ల బాక్సులు చోరీ జరిగిన ఘటన చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ములకలచెరువు మండల కేంద్రంలోని జాతీయ రహదారి రోడ్డు పక్కనున్న కెనరా బ్యాంకు పక్కనే ఉన్న స్టార్ ఎలక్ట్రికల్స్ షాపులో గురువారం అర్ధరాత్రి దొంగలు ఇనుప రాడ్లతో షాపు సెటరుపైకి లేపి,ఎలక్ట్రికల్ షాపులో ఉన్న రూ.6 లక్షలు విలువచేసే మోటార్ రివైండింగ్ వైరు ఉన్న 30 బాక్సులను తీసుకెళ్లారు. ఎవరికి అనుమానం రాకుండా షాపు బయట ఉన్న సీసీ కెమెరాలను పక్కకు తిప్పి,షాపులో ఉన్న సీసీ కెమెరాల బాక్స్ కూడా తీసుకెళ్లారు.ఉదయం షాపు తెలిసేందుకు వచ్చిన షాపు యజమాని మతిన్ బాషా చోరీ జరిగిన విషయం తెలుసుకుని ములకలచెరువు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.విషయం తెలుసుకున్న సీఐ సాధిక్అలీ,ఎస్. ఐ.డి.వై.స్వామిలు సిబ్బందితో చోరీ జరిగిన ఎలక్ట్రికల్ షాపును పరిశీలించారు.వేలిముద్రల నిపుణులచే దుకాణంలో అనుమానం ఉన్న చోటవేలిముద్రల సేకరణ చేపట్టారు. కేసు నమోదు చేసి దోపిడీ జరిగిన సంఘటనపై విచారిస్తున్నట్లు ఎస్.ఐ డి.వై.స్వామి తెలిపారు.కొంతకాలం క్రితం పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న మోటార్ రివైండింగ్ షాపులో కూడా ఇదే విధంగా చోరీ జరగడం జరిగింది.కాగా ఇటీవల సిసి కెమెరాల నిఘా ప్రభావంతో చోరీలు తగ్గుతున్నప్పటికీ దొంగలు సిసి కెమెరాలు లేని దుకాణాలను ఎంచుకుని దోపిడీలకు పాల్పడుతున్నారు.మండల కేంద్రంలోని బస్టాండు,మూడు రోడ్ల కూడలి వంటి జాతీయ రహదారిలో లేకపోవడంతో దోపిడీలు జరిగే అవకాశం ఉంది.

## స్టేషన్లో తనిఖీ చేసిన ఇన్చార్జి డిఎస్పి

విశాలాంధ్ర-మదనపల్లి: వన్ టౌన్ పోలీస్ స్టేషన్, తాలూకా పోలీస్ స్టేషన్ డిఎస్పి రవికుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటా_డుతూ పట్టణంలో నమోదైన కేసు రికార్డులు పరిశీలించారు. మదనపల్లి పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు చంద్రశేఖర్, సోమశేఖర్, ఎస్ఐ హర హర ప్రసాద్ ప్రజల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## 50మందిబైండోవర్

విశాలాంధ్ర-పీలేరు: 50మందిని స్థానిక తహసీల్దార్ వద్ద బైండోవర్ చేయడం జరిగిందని పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ.వై. గురుప్రసాద్ తెలిపారు. ఈసంద ర్భంగా ఆయన మాటలాడుతుఎస్ ఈబిఅడిషనల్ఎస్పీరాజ్ కమల్ ఆదేశాల మేరకు పీలేరుఎస్ఈబి స్టేషన్ పరిధిలో సారాయి కేసులలో ఉన్నపాత నిందితులను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సారాయి నిర్మూలన కార్యక్రమంలో బాగంగా శుక్రవారం బైండ్ ఓవర్ మేళా కార్యక్రమము నిర్వహించి 12 మంది పాత నిందితులను పీలేరు తాసిహల్దారు ముందు తమ ఎస్ఐ.లక్ష్మి నరసయ్య చేత బైండ్ ఓవర్ చేయడం అయినదని తెలిపారు.ఈ కార్యక్రమములోబాగంగా ఇప్పటి వరకు సుమారు 50 మందిని బైండ్ ఓవర్ చేయడంఅయిందని తెలిపారు. అదేవిధముగా పీలేరు స్టేషన్ పరిధిలో ఎవరైనా సారాయి కాంచిన, అక్రమ రవాణా చేసిన మరియు అక్రమముగా మద్యం, గంజాయి లాంటి మత్తు పదార్థాలువిక్రయించిన కఠినమైన శిక్షలు విదించబడునతెలిపారు.

## చంద్రబాబును కలిసిన పార్టీ నాయకులు

విశాలాంధ్ర - రామసముద్రం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కేంద్ర పార్టీ కార్యాలయంలో మదనపల్లి మాజీ ఎమ్మెల్యే,నియోజకవర్గ ఇన్ ఛార్జ్ దొమ్మలపాటి రమేష్ తో కలిసి మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ కలిశారు. చంద్రబాబు నాయుడు మదనపల్లె నియోజకవర్గంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం జెండా ఎగరాలని చెప్పినట్లు తెలిపారు.పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని చెప్పినట్లు తెలిపారు.ప్రతిపక్ష పార్టీని మరింత ధీటుగా ఎదుర్కొని ప్రజల్లో ఉండాలని ప్రజా సమస్యలపై పోరాడాలని సూచించినట్లు పేర్కొన్నారు.కార్యకర్తలు,నాయకులను ఇప్పటినుంచే ఎన్నికలకు సిద్ధం చేయాలని చెప్పినట్లు తెలిపారు.ఆయన వెంట మండల తెలుగు అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి,రాజంపేట పార్లమెంట్ కోశాధికారి సీతప్ప,ఐటీడీపీ అశోక్ జావీద్ తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానంతోనే మానసిక సత్ప్రవర్తన

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: ధ్యానంతోనే మానసిక సత్ప్రవర్తనకు మార్గమని ధ్యాన, యోగ గురువులు అభిప్రాయ పడ్డారు. శుక్రవారం సాయంత్రం రాయచోటిలోని సాయిబాబ గుడి ఆవరణంలో రాచవీడు పిరమిడ్ స్పిరిచువల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధ్యాన సప్తాహ మహసభలు 6వ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా అనేకమంది యోగ గురువులు, ధ్యాన అధ్యయన అభ్యాసకులు చేసిన ప్రసంగాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ధ్యానం అనేది ఒక మానసిక సత్ప్రవర్తనని. సాధకుడు ప్రతీకార, యోచన బుద్ధి నుంచి అమితమైన విశ్రాంతి లేదా స్పృహను పొందడమని వివరించారు. ధ్యానం అనేది పలు మతాలకు సంబంధించిన అంశమని దీనిని పురాతన కాలం నుంచి సాధన చేస్తున్నారని చెప్పారు. అలాగే దీనిని మత సంప్రదాయాలకు అతీతంగా కూడా సాధన చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. వీటి ద్వారా అత్యుత్తమ చైతన్య స్థితిని పొందడం మొదలుకుని అత్యధిక ఏకాగ్రత, సృజనాత్మకత లేదా స్వీయ-స్పృహ లేదా సాధారణంగా ఒక విశ్రాంత , ప్రశాంతమైన మనస్సును పొందడం వంటి లక్ష్యాలను సాధించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు సతీష్ కుమార్, డాక్టర్ బయ్యారెడ్డి, జంగమయ్య, రాధికమ్మ పాల్గొన్నారు.

## సమతుల ఆహారంతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర-సంబేపల్లె : సంపూర్ణ ఆరోగ్యానికి సమతుల ఆహారం ఎంతో అవసరమని ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు డా.బయారెడ్డి అన్నారు. సంబేపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలలో సమతుల ఆహారం-ఆరోగ్యం పై విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడారు. మనం ప్రతి రోజూ తీసుకునే ఆహారంలో పిండి పదార్థాలతో పాటు పప్పులు, మాంసాహారం, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు వంటివి తప్పనిసరిగా ఉండా లన్నారు. సమతుల ఆహారం తీసుకోవడం వల ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. జంకఫుడ్, బేకరీఫుడ్ తినడం, శీతల పానీయాలు తాగడం అనారోగ్యానికి ప్రధాన కారణమన్నారు. చిన్నపాటి వ్యాయామం, మూడు లీటర్ల నీటిని రోజు తాగడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నదానం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కొండేటి లీలా శ్రీనివాస్ తల్లి కీర్తిశేషులు శ్రీమతి కాకర్ల సుబ్బమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా శుక్రవారం రంగనాయకుల పేటలోని రాములవారి గుడి వద్ద చిన్న కుమార్తె లీలా శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టి తల్లి ఆత్మకు శాంతి చేకూర్చారు. ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె తల్లి చిత్రపటానికి పూలమాలవేసి ఆవేధనతో నివాళులు అర్పించారు.